ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily  తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 18-01- 2024 | సంపుటి: 14 , సంచిక: 286, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada





JV Builders & Infrastructure
ASSOCIATE INVESTMENT PLAN
PRINCIPAL AND PROFIT AMOUNT RETURN
MINIMUM INVESTMENT = 10,00,000/-
INVESTMENT RETURNS WITH IN 8 MONTHS
MONTHLY Rs.1,80,000*8 MONTHS = Rs.14,40,000/- TOTAL
MONTHLY 1,80,000/- AMOUNT WILL BE PAID IN 16 INSTALLMENTS OR 8 MONTHS(one installment 90000/-)
MINIMUM INVESTMENT = 5,00,000/-
INVESTMENT RETURNS WITH IN 7.5 MONTHS
MONTHLY Rs.90,000*7.5 MONTHS = Rs.6,75,000/- TOTAL
MONTHLY 90,000/- AMOUNT WILL BE PAID IN 15 INSTALLMENTS OR 7.5 MONTHS (one installment 45000/-)
SECURITY:-
FOR THE ABOVE INVESTMENT WE WILL PROVIDE CHEQUE AND AGREEMENT AS SECURITY.

JV Builders & Infrastructure
INVESTMENT PLAN
PRINCIPAL AND PROFIT AMOUNT RETURN EVERY MONTH UPTO 20 MONTHS
EX: MINIMUM INVESTMENT = 5,00,000/-
INVESTMENT RETURNS WITH IN 20 MONTHS
PRINCIPAL AMOUNT = 5% - Rs. 25,000/-
PROFIT AMOUNT = 3% - Rs. 15,000/-
MONTHLY Rs.40,000*20 MONTHS = Rs.8,00,000/- TOTAL
- FROM 1 LAKH TO 9 LAKHS INVESTMENT WE WILL PROVIDE CHEQUE AND AGREEMENT AS SECURITY.
- FOR ABOVE 10 LAKHS INVESTMENT WE WILL PROVIDE ONE GUNTA (121 SQ YDS) REGISTRATION AND AGREEMENT AS SECURITY.

# ఘరానా మోసగాడు

## బ్రతుకంతా మోసాలా మయం

### పలుమార్లు జైలుకు... అయిన మారని వక్రబుద్ధి

### చిట్టీలు, గుర్రపు పందాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు

### మోసగాడి బారిన జనాలు - అడిగితే బెదిరింపులు

**మోసాల పుట్ట జేవి పై ప్రజాకలం స్పెషల్ స్టోరీ**

**హైదరాబాద్ జనవరి 17(ప్రజాకలం ప్రతినిధి ):**
ఆయనో ఘరానా మోసగాడు అతని గతమంతా మోసల చిట్టా...వ్యాపారం ఏదైనా మోసం చెయ్యడం లో అతను ఒక దిట్ట. చిట్టీల వ్యాపారం తో మొదలు..మల్టి లెవల్ మార్కెటింగ్, గుర్రాల బూకి జేవీ బిల్డర్స్, జె వి మార్ట్ అంతా 2లో

# మేడారం జాతర పనుల్లో రాజీ పడేది లేదు

## - మంత్రులు కొండా సురేఖ, సీతక్క

**జయశంకర్ భూపాలపల్లి, మేడారం, జనవరి 17(ప్రజాకలం ప్రతినిధి ):**
మేడారం జాతర పనుల నాణ్యతలో రాజీ పడబోమని దేవాదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, స్త్రీశిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క స్పష్టం చేశారు. బుధవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వారు పర్యటించారు. వనదేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొండా సురేఖ మాట్లాడుతూ.. సమయం తక్కువగా ఉన్నా అడిగిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిధులు మంజూరు చేశారని తెలిపారు. పనులను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. సక్రమంగా పనులు చేయకుంటే బిల్లు రికార్డు చేయమన్నారు. శాశ్వత పనులే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జాతరకు 2 వేల బస్సులు నడిపిస్తామని.. వాటిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో యాదాద్రి ఆలయాన్ని ఇష్టారాజ్యంగా నిర్మించారని ఆరోపించారు. వర్షానికి ఆలయం కురిసిందని, గర్భగుడిలోకి నీళ్లు వెళ్లాయన్నారు.

**అదనంగా రూ.30 కోట్లు ఇవ్వడానికి సీఎం అంగీకారం: సీతక్క**

సీతక్క మాట్లాడుతూ.. కొత్త ప్రభుత్వం ఏర్పడిన పది రోజుల్లోనే జాతర కోసం రూ.75 కోట్లు



ప్రకటించిందన్నారు. గత వర్షాలకు వరదల్లో జాతర పరిసర ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని, నష్టం నుంచి కోలుకోవడానికి అదనంగా రూ.30 కోట్లు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరగా అందుకు అంగీకరించారని తెలిపారు. గత సీఎం కేసీఆర్ రూ.200 కోట్లు కేటాయిస్తానని, భూసేకరణ చేసి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి ఏమీ చేయలేదని విమర్శించారు. జాతర పనుల్లో అవినీతికి పాల్పడితే సహించేది లేదని అధికారులకు స్పష్టం చేసినట్లు చెప్పారు. నాణ్యత పాటించకుంటే అధికారులు ఇంటికి.. గుత్తేదారులు బ్లాక్ లిస్ట్‌లోకి వెళ్తారని స్పష్టం చేశారు. జాతీయ, రాష్ట్ర ప్రముఖులను జాతరకు ఆహ్వానిస్తామని సీతక్క తెలిపారు. జాతరకు జాతీయ హోదా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు విన్నవించామన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఇందుకు కృషి చేయాలన్నారు.

### తెలుగు రాష్ట్రాల నుంచి అయోధ్యకు

# ప్రత్యేక రైళ్లు



**హైదరాబాద్, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):**
రానున్న రోజుల్లో అయోధ్యకు రద్దీ పెరగనున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రత్యేక రైళ్లు నడిపేం దుకు రైల్వే శాఖ ప్రణాళికలు రూపొందించింది. తెలంగాణలోని సికింద్రాబాద్, కాజీపేట రైల్వేస్టేషన్ల నుంచి అయోధ్య స్టేషన్‌కు ప్రత్యేక రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, గుంటూరు, రాజమహేంద్రవరం, సామర్లకోట స్టేషన్ల నుంచి అయోధ్యకు ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడపనుంది. సికింద్రాబాద్ – అయోధ్య ప్రత్యేక రైళ్లు జనగామ, కాజీపేట, పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల మీదుగా రాకపోకలు సాగిస్తాయి. విజయవాడ – అయోధ్య రైళ్లు..ఏలూరు,తాడేపల్లిగూడెం, రాజమహేంద్రవరం,అనపర్తి, సామర్లకోట, అన్నవరం, తుని, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం రోడ్ రైల్వేస్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

**ఈ నెల 29 నుంచి..**

సికింద్రాబాద్ – అయోధ్య ప్రత్యేక రైళ్లు జనవరి 29, 31 ఫిబ్రవరి 2, 5, 7, 9, 11, 13, 15, 17, 19, 21, 23, 25 తేదీల్లో సాయంత్రం 4.45 గంటలకు బయల్దేరుతాయి. అయోధ్య నుంచి సికింద్రాబాద్‌కు తిరుగుప్రయాణం అవుతాయి. కాజీపేట నుంచి అయోధ్యకు జనవరి 30, ఫిబ్రవరి 1, 3, 6, 8, 10, 12, 14, 16, 18, 20, 22, 24, 26, 28 తేదీల్లో సాయంత్రం 6.20 గంటలకు బయల్దేరుతాయి. ఈ రైళ్లు అయోధ్య నుంచి తిరిగి కాజీపేట వస్తాయి. విజయవాడ నుంచి ఫిబ్రవరి 4న, గుంటూరు నుంచి జనవరి నుంచి 31న, రాజమహేంద్రవరం నుంచి ఫిబ్రవరి 7న సామర్లకోట నుంచి ఫిబ్రవరి 11న ప్రత్యేక రైళ్లు అయోధ్యకు పయనమవుతాయి. అయోధ్య నుంచి తిరిగి ఆయాచోట్లకు వస్తాయి.

# నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికీ మెరుగైన సేవలు అందాలి
- తిరుమలాయపాలెం ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ
- సిబ్బంది అందుబాటులో లేకపోవడం పై ఆగ్రహం



**పాలేరు జనవరి 17(ప్రజా కలం న్యూస్)**
తిరుమలాయపాలెం ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో తనిఖీ సమయంలో విధుల్లో లేని వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వెలిబుచ్చారు.

తరువాయి 2వ పేజీలో...

# దీవుల పర్యాటకంపై భారత్ దృష్టి

## - ఫిజీతో ద్వైపాక్షిక చర్చలుఆ దేశ ఉపప్రధానితో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి భేటీ



**హైదరాబాద్, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):**
దేశంలో పర్యాటక రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఫిజీతో బుధవారం హైదరాబాద్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపింది. తాజ్ కృష్ణా హోటల్‌లో జరిగిన ఈ సమావేశంలో ఫిజీ ఉపప్రధాని, ఆ దేశ పర్యాటకశాఖ మంత్రి విలియమి గావోకాతో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి భేటీ అయ్యారు. ముఖ్యంగా దీవుల పర్యాటకం (ఐలాండ్ టూరిజం)పై చర్చించారు. చుట్టూ సముద్రం.. మధ్యలో దీవులతో కూడిన దేశం ఫిజీ. అక్కడ మూడొందల పైచిలుకు దీవులు ఉన్నాయి. విదేశీ పర్యాటకుల్ని అవి విశేషంగా ఆకర్షిస్తున్నాయి. మన దేశంలోనూ దీవుల పర్యాటకాన్ని పెంచడానికి కేంద్రం ప్రాధాన్యం ఇస్తోంది. లక్షద్వీప్ వంటి ప్రాంతాలపై దృష్టి సారిస్తున్న నేపథ్యంలో ఫిజీతో చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఫిజీలో అనుసరిస్తున్న ఉత్తమ పర్యాటక పద్ధతులు, సాంకేతికత వినియోగాన్ని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఆయా అంశాలను భారత్‌లో అమలుకు ఫిజీ సాయం కోరినట్లు సమాచారం. అక్కడి హోటళ్లు, అంతర్గత రవాణా, దీవుల నుంచి బయటకు రాకపోకలు, ఎదురయ్యే సవాళ్లు, ఆహార వస్తువులు, ఇంధనం సరఫరాలో అనుసరిస్తున్న ప్రణాళికలను కిషన్‌రెడ్డికి ఫిజీ ఉపప్రధాని వివరించినట్లు సమాచారం.

**త్వరలో మరో సమావేశం**

త్వరలో రెండు దేశాల అధికారులతో మరో భేటీ నిర్వహించాలని భారత్, ఫిజీ నిర్ణయించాయి. ఐలాండ్ పర్యాటకరంగ నిపుణులు కూడా ఆ సమావేశానికి రానున్నట్లు తెలిసింది. దక్షిణ పసిఫిక్ మహా సముద్రంలో ఉన్న ఫిజీ జనాభాలో దాదాపు 40 శాతం భారతీయులే. ఆ దేశ జీడీపీలో 30శాతంపైగా పర్యాటకం నుంచే వస్తోంది. ఈ సమావేశంలో భారత్‌లో ఫిజీ హైకమిషన్ కార్యదర్శి ఎలియా సెవుటియా, భారత పర్యాటక శాఖ డైరెక్టర్ రోషన్ థామస్, ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారి స్నేహజ పాల్గొన్నారు.

### అక్షయపాత్ర పొత్కపల్లి

# ఇసుక క్వారీ




## - ప్రభుత్వం మారినా ఆగని అక్రమ ఇసుక దందా

# ఘరానా మోసగాడు

మొదటి పేజీ తరువాయి...

మోసం మోసం.. పలుమార్లు జైలుకు పోయిన మారని వక్రబుద్ధి. ప్రశ్నించే వారికి బెదిరింపులు. ఆయనే వేలూరి లక్ష్మీనారాయణ అలియాస్ జే వీ ఇతను ఉప్పల్ బోడుప్పల్ లో మోసాలకు పాల్పడుతూ ప్రజలను నిండా ముంచుతున్నడు. ప్రస్తుతం జే వి బిల్డర్స్, జే వి మార్ట్ తో అక్రమ దందా నడిపిస్తూ బై బ్యాక్ పేరుతో ప్రజలకు కుచ్చు టోపీ పెడుతున్నాడు అధిక వడ్డీల ఆశ చూపి ప్రజలను నిండా ముంచుతు తను మాత్రం రాజ భోగాలు అనుభవిస్తున్నాడు. రూపాయి పెట్టుబడి లేకుండా కోట్లు ఎలా కొట్టేయాలి పథక రచనలో ఆరితేరిన జే వి గుంట భూమి తన పేరున లేకున్నా జనాన్ని మోసం చేస్తూ వందల కొట్టేసిన రియల్ ఘరానా మోసాడు. రీగల్ రియల్ ఎస్టేట్ లో చేరి కోట్లు కూలగొట్టి జైలుకు కూడా వెళ్ళాడు గుర్రాల బుకి పేరుతో ఎంతో మందిని మోసం చేసి కోట్ల రూపాయలతో పరారై తర్వాత పోలీసులకు దొరికి మళ్లీ జైలుకు వెళ్ళాడు.ఎలాంటి పర్మీషన్ లేకుండానే, పన్నులు కట్టకుండా కోట్లలో నగదు బదిలీలులు చేస్తూ. 10 లక్షలు కడితే నెలకు లక్ష 40 వేలు ఇస్తామని కోట్ల వసూలు చేసి బినామీ పేర్లతో కోట్ల విలువ చేసే స్వంత ఆస్తులను తాకట్టు పెట్టుకుంటు ఆర్థిక నేరాలకు పాల్పడుతున్న లక్ష్మీనారాయణ కస్టమర్స్ కు వడ్డీ ఇస్తున్నట్లు ఇస్తూనే కొత్త స్కీమ్ ల పేరుతో ఆశ చూపి తిరిగి డబ్బులు తీసుకుంటున్న లక్ష్మీనారాయణ.

పెట్టుబడిదారులు తిరిగి డబ్బులు అడిగితే తన భార్యను ముందుకు పంపి మహిళా చట్టాలను వాడుకొంటు బెదిరింపులకు పాల్పడుతున్నాడు.వివిధ పోలీసు స్టేషన్లలో కేసులు...అయినా దర్జాగా వ్యాపారం చేస్తున్న ఘరానా మోసగాడు. లక్ష్మి నారాయణ కు చోట మోట లీడర్లతో పాటు పోలీసులు అండగా నిలవడంతో ఆయన మోసాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.

**మిత్రులను సైతం వదలని జేపీ**

ఈ లక్ష్మి నారాయణ తన మిత్రులను సైతం మోసం చేస్తూ పలు సందర్భాల్లో మిత్రులను సైతం ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు లేకపోలేదు. తనతో వ్యాపారం చేస్తే కమిషన్లు వస్తాయని నమ్మించి మిత్రులను చేర్చుకొని మిత్రుల పరిచయాలను ఉపయోగించుకుంటూ.అధిక డబ్బులను ఆశ చూపుతూ పెట్టుబడులు పెట్టించి. వారు తిరగబడితే మిత్రులను బలి చేసిన సందర్భాలు ఎన్నో. జే వి నీ నమ్మి మోసపోతున్నామని తెలుసుకునే లోపే కోట్లు కొల్లగొట్టి చేతులు ఎత్తివేయడం అలవాటుగా చేసుకున్నాడు. ఎవరైనా డబ్బుల గురించి అడిగితే వారిని గుండాలతో బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని బాధితులు వాపోతున్నారు.

**భర్తకు తగ్గ భార్య...**

లక్ష్మి నారాయణ చేస్తున్న మోసాలకు బార్య కూడా వత్తాసు పలుకుతూ. ఆయన చేస్తున్న మోసాలలో పలు పంచుకుంటుందనే ఆరోపణలు లేకపోలేదు. భర్త చేతిలో మోసపోయిన బాధితులు లక్ష్మి నారాయణ ను నిలదీస్తే ఆయన భార్య ముందుకు వచ్చి బ్లాక్ మెయిల్ లకు పాల్పడుతూ బాధితులను కేసుల పాలు చేస్తూ భర్తకు చేదోడు వాదోడుగా నిలుస్తూ భర్త మోసాలలో భాగస్వామిగా మారుతుందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. బార్య ,భర్తలు కలసి ఇంత మోసాలకు పాల్పడుతూ. కోట్లు కొల్లగొడుతు సామాన్య ప్రజలను రోడ్డుపాలు చేస్తున్న పోలీసులు, ఆధికారులు లక్ష్మి నారాయణ పై చర్యలకు వెనుకడుగు వేయడం పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## నిర్లక్ష్యం వహిస్తే
# వేటు తప్పదు

మొదటి పేజీ తరువాయి...

అనుమతి లేని గైర్హాజరు పై సంజాయిషీకి ఆదేశించాలన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని, ఆరు హామీల్లో వైద్యానికి సంబంధించిన ఆరోగ్యశ్రీ పరిమితి పెంపును అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలులోకి తెచ్చిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో పేదలు ఎక్కువగా ఉంటారని, పేదలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు.

మంత్రి తనిఖీ సందర్భంగా జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, తిరుమలాయపాలెం ఎంపిడివో సిహెచ్. శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సమాజాభివృద్ధికి దాసరి పౌండేషన్ సహకారం



తల్లాడ, జనవరి 16: సమాజాభివృద్ధికి దాసరి మెమోరియల్ ఫౌండేషన్ సహకారాన్ని అందిస్తుందని మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఎం.రఘునాధబాబు అన్నారు. తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య మరియు దాసరి మెమోరియల్ పౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024సంవత్సర క్యాలెండర్ ను ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో దిగ్గజ దర్శక నిర్మాతలైన దర్శకరత్న డాక్టర్ దాసరి నారాయణరావు,పద్మ దంపతుల జ్ఞాపకార్థం దాసరి మెమోరియల్ ఫౌండేషన్ ను నెలకొల్పినట్లు వివరించారు. దాసరి నారాయణరావు పద్మ దంపతుల సేవా స్పూర్తితో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేదవిద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు సహకారాన్ని అందిస్తామని తెలిపారు.

నిరంతరం దాసరి నారాయణ రావు పద్మ దంపతుల సామాజిక సేవాభావాన్ని కొనసాగించడమే ఫౌండేషన్ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావు, అసిస్టెంట్ డైరెక్టర్ అడపాల వెంకటేశ్వరరావు, దాసరి పద్మ స్మారక యువజన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షుడు గుమ్మా నరేష్,సమన్వయకర్త దుగ్గిదేవర అజయ్ కుమార్, సోంపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల పైన పెట్టిన
# అక్రమ కేసులు ఎత్తివేయాలి

### పేదల గుడిసెలపై రాష్ట్ర ప్రభుత్వ దౌర్జన్యం నశించాలి

### అర్హులైన వారికి ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి - సిపిఎం



జగిత్యాల ప్రతినిధి జనవరి, 17: జగిత్యాల పట్టణంలో టి.అర్ నగర్ లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు దాడి చేసి అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టండాన్ని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పి.అశయ్య, రాష్ట్ర నాయకులు గిట్ల ముకుంద రెడ్డి తీవ్రంగా ఖండించారు.బుధవారం సిపిఎం జిల్లా కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం వెంకట చారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అశయ్య,ముకుంద రెడ్డిలు మాట్లాడుతూ.... జగిత్యాల జిల్లా కేంద్రంలో వీరనారి ఐలమ్మ నగర్ నందు గత 6 నెలలుగా పేదలు,కార్మికులు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని పట్టాలివ్వాలని పోరాడుతున్నారు. ఈనెల16న తెల్లవారుజామున 3గం:ల ప్రాంతంలో వందలది మంది పోలీసులు వచ్చి,బుల్డోజర్ల తోటి గుడిసెలను కూల్చి, విలువైన వస్తువులు,గ్యాస్ సిలిండర్లు,కుట్టు మిషన్లు,వాహనాలు,వంట సామాగ్రి తీసుకెళ్ళి పేద ప్రజలందరిని భయభ్రాంతులకు గురిచేసి, దాడులు చేసి ముఖ్య నాయకులను అరెస్టు చేసి, వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అదేవిధంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లెల బాలకృష్ణ తోపాటు 20 మందిని రిమాండ్ చేసి, కరీంనగర్ జిల్లా జైలుకు పంపారు.గత పాలకులకు ఈ పాలకులకు ఏమి తేడా లేకుండా ఉంది. ఈ రాష్ట్రంలో ఎమ్మెల్యే ఎంపీ లు ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు కబ్జాలు చేస్తు అమ్ముకుంటుంటే వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపకుండా అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూన్నారని అన్నారు. ఈ పాలకులు దొంగలకు వత్తాసు పలుకుతూ ఉండడం సరైంది కాదన్నారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని నేడు ఈ ప్రభుత్వ దమన ఖాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే కూల్చిన ఇండ్ల స్థలాలోనే పేదలకు ఇంటినిర్మాణం చేసి,వాటికి పట్టాలు ఇవ్వాలని,అలాగే అక్రమంగా అరెస్టు చేసిన వారిని నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, సిపిఎం జిల్లా నాయకులు సారంగపాణి, శారద,కె.చంద్రశేఖర్ , సుధారాణి,హరీష్, ఎండి సలీమ్,హాఫిజ, సులేమాన్,పద్మ,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## చిన్న చిన్న తగాదాలతో జీవితాలను
# నాశనం చేసుకోవద్దు




సిఐ ప్రవీణ్ కుమార్ - సామాజిక అంశాలపై పోలీస్ కళ బృందంచే ప్రజలకు అవగాహన

జగిత్యాల ప్రతినిధి జనవరి 17 : చిన్న చిన్న తగాదాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని సి ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు.జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ ఆదేశాల మేరకు కథలాపుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పపల్లి గ్రామంలో పోలీస్ కళాహొబృందం వారు మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహణ, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నేను సైతం అనే కార్యక్రమం ద్వారాహొపోలీస్ స్టేషన్ పరిధిలో అన్నిహొ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంహొజరుగుతుంది దీని వల్ల గ్రామంలోహొఏ సంఘటన జరిగిన వెంటనేహొ తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామస్థులను కోరారు. తల్లిదండ్రులుహొపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యూత్ చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం, పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని,హొ లైసెన్స్హొ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్హొఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్హొ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలోహొచిన్న చిన్న గొడవలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పోలీసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్షయపాత్ర పొత్కపల్లి
# ఇసుక క్వారీ

### - ప్రభుత్వం మారినా ఆగని అక్రమ ఇసుక దందా



ఓదెల,జనవరి17:(ప్రజా కలం ప్రతినిధి)గత రెండు సంవత్సరాలుగా మానేరు నది అక్రమార్కులకు వరంగా మారింది. దోచుకున్నోళ్లకు దోచుకున్నంతగా ఇసుకాసురుల పంట పండింది.ప్రభుత్వం మారినా ఇసుక మాఫియా అక్రమాలు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి.పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని మడక గ్రామ సమీపంలో గల పొత్కపల్లి2 ఇసుక క్వారీని నేడు విలేకరుల బృందం సందర్శించగా విస్తుగొలిపే వాస్తవాలు బహిర్గతమయ్యాయి.ఇటీవల కరీంనగర్ జిల్లా కలెక్టర్ తమ జిల్లా పరిధిలోని 8 ఇసుక క్వారీలను రద్దు చేయగా పెద్దపల్లి జిల్లాలో మాత్రం ఇంకా నడుస్తుండడం వెనుక గల మతలబు ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.గత ప్రభుత్వం హయాంలో రైతుల జీవనోపాదులను దెబ్బతీస్తూ మానేరు నదిలో డీసిల్టేషన్ పేరుతో అక్రమంగా ఏర్పాటు చేసిన ఇసుక క్వారీలు ఇంకా కొనసాగుతున్నాయి.పొత్కపల్లి 2 స్టాక్ యార్డ్ లో ఎప్పుడు చూసినా ఇసుక అంత ఎత్తున గుట్టలుగా పేరుకొని ఉంటుంది. ఒకవైపు ప్రతిరోజు వందలాది లారీలలో ఇసుక రవాణా జరుగుతున్నా అక్షయపాత్ర లాగా అంతే మొత్తంలో ఇసుక నిల్వలు పేరుకొని పోవడం వెనుక కారణాలను విశ్లేషిస్తే ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడైనాయి.డీసిల్టేషన్ ఇసుక క్వారీలపై జాతీయ హరిత ట్రిబ్యునల్ లో పిటిషన్లు దాఖలు అయినాయి.ఎన్జీటీ మధ్యంతర ఉత్తర్వుల ద్వారా ఇసుక త్రవ్వకాలను మరియు రవాణాను నిషేధించినప్పటికీ గత ప్రభుత్వం వాటిని బేఖాతరు చేస్తూ ఇసుక మాఫియాకు అండగా నిలవడంతో యదేచ్ఛగా ఇసుకాసురులు తమ అక్రమాలను కొనసాగిస్తున్నారు.మానేరు నది గర్భంలో ఇసుక త్రవ్వకాలను నిలిపివేశామని,కేవలం స్టాక్ యార్డులలో నిలువ చేసిన ఇసుకను మాత్రమే ప్రజా అవసరాల దృష్ట్యా రవాణా చేస్తున్నామని ఎన్జీటీలో నమ్మబలికిన టిఎస్ఎండీసి అధికార యంత్రాంగం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై త్రవ్వకాలు మరియు రవాణాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నాయి. రాత్రి వేళలో రహస్యంగా ఇసుకను తోడి స్టాక్ యార్డులు నింపుతూ ఎప్పుడూ నిల్వలు తగ్గకుండా కాంట్రాక్టర్ జాగ్రత్త పడుతున్నారు.లెక్కల లోకి రాని అక్రమ ఇసుక రవాణాను కొనసాగిస్తూ కోట్లు దండుకుంటున్నారు.విలేకరులు సందర్శించిన సమయంలో క్వారీ వద్ద వందలాది లారీలు ఇసుక లోడింగ్ కోసం క్యూలో ఉన్నాయి. పొత్కపల్లి,కనగర్తి,గుండ్లపల్లి క్వారీల వద్ద గల వేచి ఉండే లారీల సంఖ్యను లెక్కిస్తే కిలోమీటర్ల మేరకు నిలిచిపోయి ఉన్నాయి.జీరో దందాతో నడిచే ఇసుక లారీలు మాత్రం డైరెక్ట్ గా క్వారీల్లోకి వెళ్లి ఇసుకను లోడ్ చేసుకొని వెళ్ళిపోతున్నాయి.35 టన్నుల పరిమాణం గల ఇసుకను మాత్రమే నింపుకోవడానికి ఒక లారీకి అనుమతి ఉండగా అంతకంటే మరెన్నో రెట్లు అధికంగా ఇసుకను లారీలలో నింపుకొని క్వారీ యజమానులకు అమ్యామ్యాలు సమర్పించుకొని ఓవర్ లోడింగ్ లతో లారీలు వెళుతున్నాయి.ఒక బకెట్ అనగా సుమారు మూడు టన్నుల ఇసుకను లారీలో అదనంగా నింపుతే 2000 రూపాయల చొప్పున క్వారీ యజమానులు చార్జి చేస్తున్నారు.ప్రతి క్వారీలో తూకం యంత్రాలు,సీసీ కెమెరాలు విధిగా ఉండాలి.కానీ ఇవేమీ లేకుండానే ఇసుక యార్డులు నడుస్తున్నాయి.లోడింగ్ మరియు రవాణా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల లోపు మాత్రమే జరగాలి. ఇసుక లారీలు ప్రయాణించే గ్రామీణ రోడ్ల మార్గాల వెంబడి దుమ్ము రేగకుండా నిత్యం రోడ్డుపై నీరు చల్లుతూ ఉండాలి. కానీ గత కొద్దిరోజులుగా అలాంటి జాడ లేకపోవడంతో రోడ్డు పక్క నివాసం గల ప్రజలు దుమ్ము దూళితో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.ప్రభుత్వ నిబంధనలు ఇక్కడ క్వారీలలో సెలవు. నిబంధనలు విధిగా అమలు పరచాల్సిన టిఎస్ఎండిసి అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో మునిగి ఇసుకాసురులకు వత్తాసు పలుకుతున్నారు.ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థులు ఇసుక అక్రమాలపై సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకున్నారు.ప్రస్తుతం జిల్లాలో ఓదెల మండలం పరిధిలోని క్వారీలలో జరుగుతున్న అక్రమాలపై ఎవరు నోరు విప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు.డీసిల్టేషన్ పేరిట మానేరులో కొనసాగుతున్న ఇసుక క్వారీలు పర్యావరణ చట్టాలకు విరుద్ధమని ఎన్జీటీలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసిన పిటిషన్ దారుడు చిటికేసి సతీష్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కొనసాగుతున్న ఇసుక క్వారీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఇప్పటికే రద్దు చేశారని ఆ దిశగా ఇక్కడ సైతం ఎమ్మెల్యే చొరవ తీసుకొని క్వారీలను రద్దు చేయించాలని సూచించారు.అంతేకాకుండా ఎన్జీటీలో విచారణలు ముగిసాయని అతి త్వరలో ఇసుక క్వారీలను రద్దు చేస్తూ సంచలన తీర్పు రాబోతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా టిఎస్ఎండిసి అధికారులు మామూళ్ల మత్తును వీడి నిబంధనలకు విరుద్ధంగా క్వారీ లలో కొనసాగుతున్న వివిధ అక్రమాలపై స్పందిస్తూ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# వికసిత భారత్



గొల్లపల్లి జనవరి 17 ప్రజ కలం ప్రతినిధి జగిత్యాల జిల్లా గోల్లపల్లి మండలం రాఘవపట్నం లో బుధవారం రోజున వికసిత భారత్ సంకల్ప యాత్ర అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ అధికారులు పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది పార్టీ నాయకులు ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ఇచ్చిన పథకాలు గురించి చెప్పడం జరిగింది వివిధ అధికారులు వాళ్లకు అప్పగించిన పనుల గురించి చెప్పడం జరిగింది పేదల కోసం కనీస మౌలిక సదుపాయాల కల్పన. తెలంగాణలో మహిళలకు పొగ నుంచి విముక్తికి భరోసా ఇస్తూ 11.52 లక్షల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ప్రజలపై సురక్షితం తాగునీటి సరఫరా దాదాపు 54 లక్షల కనెక్షన్లు. ఇంకెన్నో పథకాల గురించి చెప్పడం జరిగింది ఈ పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని చెప్పడం జరిగింది. జనవరి 26 తేదీ వరకు అప్లై చేసుకోవచ్చు అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సంకల్పిత యాత్ర ప్రోగ్రాంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి ఎంపీడీవో అంగన్వాడీ టీచర్లు రమాదేవి, రమాదేవి ,స్వప్న, జలజ గ్రామ సర్పంచ్ ఐకెపి సిబ్బంది ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

### జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

## యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు



మెట్ పల్లి, (కోరుట్ల) జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి) :యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ కోరుట్ల ఆధ్వర్యంలో జగిత్యాల డిస్ట్రిక్ట్ జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ను శాలువా పూల బొకే అందజేసి మర్యాదపూర్వకం గా కలిసిన జగిత్యాల జిల్లా యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్, జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ ముబీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అన్వర్ సిద్ధికి, మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మహమ్మద్ చాంద్ పాషా జిల్లా కలెక్టర్ ని కలిసి జనవరి 28వ తేదీన జరగబోయే కోరుట్ల పట్టణంలోని గడి గురుజు ప్రాంతంలో ఆల్ ఇండియా ముషయెర ,ఆలిండియా కవి సమ్మేళనం సదస్సుకు ముఖ్య అతిథులుగా రావాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా వస్తానని హామీ ఇచ్చారు

## కారోబార్ల సమస్యలు పరిష్కరిస్తాం

### - కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి




జగిత్యాల ప్రతినిధి జనవరి 17 : కారోబర్ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని బుధవారం గ్రామ కారోబార్ ఉద్యోగస్తులు సమస్యల పై వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ ఎమ్మెల్సీ ఎమ్మెల్సీ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కారోబార్లతోపాటు ఆ సంఘానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

### మరమ్మతులు చేపట్టాలని

## ఇరిగేషన్ ఈ ఈ కి వినతి

మెట్ పల్లి, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి) :ఆత్మకూర్ లోని పెద్ద చెఱువు మత్తడి మరమ్మతులు, పెద్ద వాగు పై నిర్మించిన చెక్ - డ్యామ్ లికేజి మరమ్మతులు తక్షణమే చేపట్టి గ్రామ ప్రజలకు, రైతులకు ఆదుకోవాలని ఆత్మకూరు గ్రామ ప్రజలు జగిత్యాల ఈఈకి వినతిపత్రం అందజేశారు. వాటి సమస్యల వల్ల రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు ఈ ఈ కి ఇచ్చిన వినతిపత్రంలో తెలిపారు.



### మహిళా రక్షణ హెల్ప్ లైన్ పై

## అవగాహన కార్యక్రమం



రాయికల్,జనవరి 17(ప్రజాకలం ప్రతినిధి) బుధవారం రోజున ఇటిక్యాల గ్రామంలోని వసుంధర మహిళా మండలి వారు నిర్వహించినటువంటి వివో మీటింగ్ లో మహిళా సాధికారత బృందం వారూ మహిళలకి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, మహిళలకి మిషన్ శక్తి స్కీం గురించి మహిళా సాధికారత గురించి,181-సఖీ,1098-చైల్డ్ హెల్ప్ లైన్, మరియు వివిధ హెల్ప్ లైన్ ల గురించి వివరించడం జరిగింది మహిళా శిశు సంక్షేమ శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలపడం జరిగింది,60 సంవత్సరాల దాటిన వయవృద్ధులకు పింఛన్ రాకపోయినా, ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులను బాగా చూసుకోకపో యినా 14567 నెంబర్ కు ఫోన్ చేయాలి అని సూచించారు,వికలాంగుల పింఛన్లు సదరం సర్టిఫికెట్ల కోసం,ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్న 155326 హెల్ప్ లైన్ నెంబర్ కి ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బేటి బచావో బేటి పడావో మరియు సుకన్య సమృద్ధి యోజన, బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టాల గురించి వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మహిళ సాధికారత జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, ఫైనాన్షియల్ లిటరసీ హేమాశ్రీ ,సఖి లీగల్ అడ్వైసర్ లావణ్య,సఖి సోషల్ వర్కర్ శారద,ఎస్ హెచ్ జి అధ్యక్షురాలు రాధ,ఎస్ హెచ్ జి సభ్యులు లావణ్య పాల్గొనడం జరిగింది.

## వలస అభ్యర్థులతో అభివృద్ధి శూన్యం

### - పెద్దపల్లి పార్లమెంట్ బరిలో స్థానికున్ని గెలిపించాలి

### - పెద్దపల్లి ఎంపీ స్వతంత్ర అభ్యర్థి ప్రొఫెసర్ నతాని యేలు



పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వలస నాయకులకు అడ్డ కాకూడదని వలస అభ్యర్థులతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదని,రానున్న ఎంపీ ఎన్నికల్లో స్థానికున్ని అయిన తనను గెలిపించాలని పెద్దపల్లి పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నతాని మేలు ప్రజలను కోరారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వతంత్ర ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ నతాని యేలు మాట్లాడుతూ ఇప్పటి వరకు పెద్దపల్లి పార్లమెంట్ నుండి నియోజక వర్గానికి సంబంధం లేని వారు ఎన్నికయ్యారని అన్నారు. వలస రాజకీయ నాయకుల వల్ల పెద్దపల్లి ఎక్కువ వెనుకబడిందని వాపోయారు. పార్లమెంట్ నియోజక వర్గం అన్ని రంగాల్లో నిరాదరణకు గురైందని ఆరోపించారు. సమస్యల పరిష్కారంలో వలస నాయకులు విఫలమయ్యారని విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో ఉంటానని తన అభ్యర్థిత్వాన్ని బలపరచి గెలిపించాలని నతానియేలు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో బంద్ సొసైటీ అధ్యక్షులు,పల్లెల వీరస్వామి,దొడ్డి బాపు,జంగ మహేందర్ రెడ్డి,కర్రె మహేందర్ రెడ్డి,యాలాద్రి సపోజ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలి

### - పద్మశాలి క్యాలండర్ ఆవిష్కరించిన అదనపు కలెక్టర్



పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం-టిపియుఎస్ క్యాలెండరు ను బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ ఆవిష్కరించారు. పెద్దపల్లి కలక్టరేట్ లో అదనపు కలెక్టర్ కార్యాలయంలో క్యాలెండర్ విడుదల చేసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సేవాభావం అలవర్చుకుని సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలని పిలుపునిచ్చారు. పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్ననలను పొందాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాముల దత్తాద్రి,జిల్లా ప్రధాన కార్యదర్శి పరికి పండ్ల కోటేశం,అసోసియేట్ అధ్యక్షులు గౌడ ఆంజనేయులు,ఉపాధ్యక్షులు మహేశుని వెంకటేశం, సహాయకార్యదర్శి వేముల సతీష్ కుమార్,బత్తుల వినయ్ కుమార్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెండెం సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు మామిడాల కరుణాకర్,చిలగాని అశోక్ కుమార్,గట్టు రమేష్ లతో పాటు ప్రాథమిక సభ్యులు సిరిపురం రాఘవులు, పులి గోపికృష్ణ,వేముల రమేష్, మిట్టపెల్లి తిరుపతి,బూర మోహన్, పి.కుమార స్వామి,ఎల్లె రమాదేవి,యన్. రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కూలీలతో కలిసి వరి నాటు వేసిన కలెక్టర్

### - ప్రతి దశలో రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు అందించాలని వ్యవసాయ అధికారులకు ఆదేశం



పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం జిల్లాప్రతి నిధి) నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు,సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పెద్దపల్లి మున్సిపాలిటీ శివారులోని చందపల్లిలో వరి నాట్లు వేస్తున్న రైతుల పొలాలను పరిశీలించి,సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం,సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు,తదితర అంశాలపై కలెక్టర్ రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వ్యవసాయంలో నారుమడి దగ్గరి నుంచి రైతులు పంట కోసి అమ్మకం చేసే వరకు ప్రతి దశలో రైతులకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సలహాలు,సూచనలు అందజేస్తూ అధిక లాభం పొందే విధంగా సంబంధిత అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నాట్లు వేయడానికి ఎంత పెట్టుబడి అవుతుంది,పంటకు రోగాలు వస్తే వాడే పురుగు మందులు, ఎరువుల లభ్యత పురుగు మందుల లభ్యత, పంట దిగుబడి,కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, ధాన్యం మిల్లులకు తరలింపు, రైతులకు జరిగే చెల్లింపు,తదితర ప్రతి దశలో రైతులకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు,సూచనలు అందజేయాలని అన్నారు. నూతన సాగు పద్ధతులను రైతులకు వివరిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభం వచ్చే విధంగా సూచనలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పంటకొనుగోలు సమయంలో వరి ధాన్యం తరుగు గురి కాకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో కలిసి పొలంలో వరి నాట్లు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,పెద్దపల్లి మండల వ్యవసాయ అధికారి అలివేణి, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### పట్టుబడిన 5 వాహనాలు

## జనవరి 18న వేలం

### - ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి,జనవరి 17:(ప్రజా కలం ప్రతినిధి)వివిధ నేరాలలో పట్టుబడిన 5 వాహనాలను జనవరి 18న ఉదయం 10 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేయు వాహనాలలో హెూండా షైన్,బజాజ్ పల్సర్,గ్లామర్,సిబి ట్విస్ట్, స్ప్లెండర్ ఉన్నట్లు,అన్ని వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో ఉన్నట్లు ఎక్సైజ్ సి.ఐ.ఎం.శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

రాయికల్,జనవరి 17(ప్రజాకలం ప్రతినిధి) బుధవారం ఉదయం సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై అజయ్ తన సిబ్బంది తో యుక్తంగా రాయికల్ పట్టణం భరత మాత విగ్రహం దగ్గర ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(యూ) మండలానికి చెందిన ఆత్రం సోనే రావు(60) ను పట్టుకొని అతని వద్ద నుండి రూ. 50,000 విలువ గల 2.03 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని మరియు ఒక సెల్ ఫోన్ జప్తు చేయడం జరిగింది.



ఇటీవల పట్టుపడిన భూపతిపూర్ కి చెందిన నిందితులకు సోనే రావు గంజాయి ని అమ్మాడు. మళ్లీ బుధవారం రోజున గంజాయి ని అమ్మటానికి రాయికల్ రాగా పట్టుకోనైనది. అతనిపై ఎస్సై అజయ్ కేసు నమోదు చేసిన అనంతరం, దర్యాప్తు అధికారి అయిన జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీ ఖాన్ నిందితుడిని రిమాండ్‌కి తరలించడం జరిగింది. నిందితులను చాక చక్యంగా పట్టుకున్న కానిస్టేబుల్స్ సాగర్,సంతోష్ మరియు ప్రశాంత్‌లను సీఐ గారు అభినందించారు.

### క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన

## క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

### క్రీడల్లో యువతను ప్రోత్సహించాలి : కనుక నాగేష్





ఇబ్రహీంపట్నం జనవరి 17 ప్రజాకలం ప్రతినిధి : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం యామపూర్ జరుగుతున్న కనుక అనిల్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు ప్రధాన బహుమతి 2,000 రెండో బహుమతి 1000 అందజేశారు. టోర్నీలో విజేతలకు క్రీడాకాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కనుక నగేష్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు గెలుపు ఓటమి నేర్చుకుంటారని క్రీడల వలన మానసికంగా దృఢంగా తయారవుతారు. క్రీడలతో పాటు చదువులో ముందు ఉండాలని యువతలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా దమేర జలెందర్, ఏలేటి జనార్దన్,అను రెడ్డి దేవేందర్ , తలారి శ్రీధర్ , గోపిడి తిరుపతి, బంటు శీను, తలారి శ్రీకర్, జైడి విజయ్, కనుక అజయ్ , చిట్యాల వినోద్, తేడు భూమేష్, బత్తుల శ్రీనివాస్, జైడి ఉదయ్, అను రెడ్డి శ్రీకాంత్, మజ్ను, తోపరపు జలేందర్ , కాస రఘు , కాస ప్రశాంత్ ,రాజు ,శ్రీను ,మహేష్ ప్రశాంత్ , నాయిని హరీష్,అశోక్,నవీన్, ఇటెడి తేజెంధర్, పల్లేమీది మహేందర్ అఖిల్, మహేష్ , ఆదర్శ్ గణేష్, దిలీప్, సునీల్ అక్షయ్, జగన్ రణదీర్ ,రాజు, తేజ ,రాజు, గుండాల శ్రీను ,తదితరులు పాల్గొన్నారు

## పట్టు బడిన వాహనాల వేలం

### - ఎక్సైజ్ స్టేషన్లో నేడు ఉదయం 10 గంటలకు వేలం

### - ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీనివాస్

పెద్దపల్లి,జనవరి17:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) వివిధ నేరాలలో పట్టుబడిన 5 వాహనాలను నేడు ఉదయం 10 గంటలకు పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్ లో వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ ఎం.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేయు వాహనాలలో హెూండా షైన్,బజాజ్ పల్సర్,గ్లామర్, సిబి ట్విస్ట్,స్ప్లెండర్ ఉన్నట్లు,అన్ని వాహనాలు రోడ్డు వర్త్ కండిషన్లో ఉన్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.



ప్రజాకలం
గురువారం, జనవరి 18, 2024

# కిల్లర్ కైట్స్...

సాధారణంగా మనం వాడే దారం కాటన్ తో తయారవుతోంది. మన పనులను బట్టి దారాన్ని వాడుతూ ఉంటాం.. చివరికి ఆకాశాన్ని అంటే విధంగా ఎగరవేసే గాలిపటాల విషయంలోనూ కాటన్ తో తయారైన దారాలనే మనం వినియోగిస్తూ ఉంటాం. అయితే కొన్ని సంవత్సరాలుగా గాలిపటాలను ఎగరవేసేందుకు చైనా మాంజాను వాడటం మొదలైంది. అయితే ఈ మాంజా తయారీకి చైనీయులు పదునైన గ్లాసు ఉత్పత్తులు, ఇతర రసాయనాలు వాడుతున్న నేపథ్యంలో అవి ప్రాణాంతకంగా మారాయి. పక్షులకు, చివరికి మనుషుల ప్రాణాలు హరించే విధంగా తయారయ్యాయి. అందువల్లే చైనా మాంజాను ఎట్టి పరిస్థితిలో పతంగులు ఎగరవేయడానికి వాడకూడదని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కంటికి కనిపించినటువంటి దారం ఉరితాడు లాగా మారి ఎన్నో ప్రాణాలను తీస్తూ.. కుటుంబాల్లో తీవ్ర శోకాన్ని మిగుల్చుతోంది. అన్యం పుణ్యం తెలియనటువంటి చిన్నారులతో మొదలుకుని.. పెద్ద వాళ్ళ వరకు ఈ దారం వారి కుటుంబాల పాలిట శాపంగా మారింది. అదే.. పతంగులు ఎగురవేసే.. చైనా మాంజ.. ప్రస్తుతం ఈ పేరు తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. సంక్రాంతి పండగ అనగానే గాలిపటాలు గుర్తొస్తాయి. దానితోపాటు అత్యంత ప్రమాదకరమైన చైనా మాంజా కూడా వణుకుపుట్టిస్తుంది. ప్రతి సంవత్సరంలోనే ఈ ఏడాది కూడా చైనా మాంజ కొందరి కుటుంబాలలో తీరని విషాదాన్ని నింపింది. కొంతమంది గాలిపటాలను ఎగరేస్తూ కరెంటు షాక్ తో చనిపోతే.. మరి కొంతమంది గాలిపటాలు ఎగురవేసే ప్రయత్నంలో బిల్డింగ్‌లపై నుంచి పడిపోవడంతో ప్రాణాలు కోల్పోయారు. ఇలా గాలిపటాలు చాలా ప్రాణాలు గాల్లో కలిసేలా చేశాయి. అయినప్పటికీ ఏదో ఒక రూపంలో చైనా మాంజా మన దేశంలోకి వస్తున్నది. ప్రమాదాలకు కారణమవుతోంది. చైనా మాంజా వల్ల ఇరు తెలుగు రాష్ట్రాల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడం.. ఇందులో ఒక ఆర్మీ జవాన్ కూడా ఉండటం దారుణాతీ దారుణం. హైదరాబాదులోని లంగర్ హౌస్ ప్రాంతంలో చైనా మాంజా మెడకు తగిలి ఓ ఆర్మీ జవాన్ ప్రాణాలు కోల్పోయాడు. బైక్ మీద వెళ్తున్న ఆర్మీ జవాన్ కోటేశ్వర్ రెడ్డి మెడకు చైనా మాంజా తగిలింది. అది గొంతు భాగంలో లోతులో కోసేసింది. ఫలితంగా తీవ్రంగా రక్తస్రావం అయింది. ఆ రక్తస్రావానికి అతని దుస్తులు, బైక్ ముందుభాగం తడిచిపోయింది. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే అతడు ప్రాణాలు కోల్పోయాడు. కోటేశ్వర్ రెడ్డి స్వస్థలం విశాఖపట్నంలోని పెద్ద వాల్తేరు. ఈయన కొన్ని సంవత్సరాల నుంచి భారత ఆర్మీలో నాయక్ గా పని చేస్తున్నారు. ఢిల్లీ నుంచి ఇటీవల హైదరాబాద్ ప్రాంతానికి బదిలీ అయ్యారు. రెండు సంవత్సరాల క్రితం ఆయనకు ప్రత్యూష అనే యువతితో పెళ్లయింది. వీరికి ఏడాదిన్నర వయసు ఉన్న భువిక అనే కుమార్తె ఉంది. కుమార్తె, భార్యతో కలిసి కోటేశ్వర్ రెడ్డి హైదరాబాదులో ఉంటున్నారు. భార్య కుమార్తెతో కలిసి శనివారం రాత్రి 7 గంటల 30 నిమిషాలకు లంగర్ హౌస్ ఫ్లై ఓవర్ మీదుగా బైక్ మీద కోటేశ్వర్ రెడ్డి వెళుతుండగా.. చైనా మాంజా ఆయన మెడకు తగిలింది. కోటేశ్వర్ హెల్మెట్ ధరించినప్పటికీ సరిగ్గా గొంతు వద్ద మాంజా తగలడంతో బైక్ వేగానికి అది లోతుగా గాయం చేసింది. వాస్తవంగా చైనా మాంజాను మనదేశంలో నిషేధించారు. ఎందుకంటే వాటి తయారీలో చైనీయులు అత్యంత ప్రమాదకరమైన వస్తువులను వాడుతుంటారు.. ఆ మాంజాను వాడే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆ ఘటనల్లో ప్రాణాలు కూడా పోతున్నాయి. గతంలో ఈ చైనా మాంజా పక్షుల కాళ్లకు చుట్టుకుని చనిపోయాయి. అయితే దీనిపై రెడ్ క్రాస్, బ్లూ క్రాస్ వంటి సంస్థలు కోర్టును ఆశ్రయించడంతో సుప్రీం కోర్టు చైనా మాంజాను మన దేశంలో నిషేధిస్తూ తీర్పు ఇచ్చింది. సుప్రీంకోర్టు నిషేధం విధించినప్పటికీ ఏదో ఒక రూపంలో చైనా మాంజా మనదేశంలోకి వస్తూనే ఉంది. దీనిని కొంతమంది వ్యాపారులు అక్రమంగా విక్రయిస్తున్నారు. అయితే ఈ మాంజా వల్ల జరిగే ప్రమాదాలు తెలియని కొంతమంది యువకులు దానిని విరివిగా వాడేస్తున్నారు. ఫలితంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. చైనా మాంజాతో పతంగులు ఎగరవేసే వారి చేతులకు కూడా గాయాలవుతున్నాయి. ముఖ్యంగా ఈ మాంజా తయారీలో ముడి గాజు మిశ్రమాన్ని వాడటం వల్ల అది ప్రమాదాలకు కారణమవుతున్నది. ఇక ఈ చైనా మాంజా వల్ల ఒక ఆర్మీ జవాన్ మృతి చెందిన సంఘటన మర్చిపోకముందే.. తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ముగ్గురు మృతి చెందారు. అత్తాపూర్ లోని ఓ 11 సంవత్సరాల బాలుడు భవనం పై పతంగి ఎగరవేస్తూ ఏసీ బాక్స్ కు తగలడంతో విద్యుత్ ప్రసారమైంది. ప్రమాద తీవ్రతకు ఆ బాలుడు అక్కడికక్కడే మరణం చెందాడు. ఇక ఇక కొంపల్లి నార్త్ ఎన్సీఎల్ క్యాస్కిడ్ గ్రీన్స్ అపార్ట్మెంట్ లో నివాసముంటున్న ఏఎస్ఐ రాజశేఖర్ అల్వాల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమారుడు, ఒక కుమార్తె. రాజశేఖర్ రెండవ కుమారుడు ఆకాష్ డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం అపార్ట్మెంట్ ఐదో అంతస్తు పై పతంగి ఎగరవేస్తుండగా అది రెండు అపార్ట్మెంట్ల మధ్య పడింది. పిట్టగోడ నుంచి కిందకు వంగుతూ ఆ పతంగిని తీసే ప్రయత్నంలో ఆకాశ్ పట్టుతప్పి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు అయిన అతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయాడు. నాగర్ కర్నూల్ ప్రాంతంలో జోహాల్(12) అనే యువకుడు కూడా పతంగులు ఎగరవేస్తూ విద్యుత్ తీగల కు తగిలి దుర్మరణం చెందాడు. విద్యుత్ ప్రసార తీవ్రతకు ఆ యువకుడు ఎగిరిపడి మృతి చెందడం విశేషం.

# తెలుగు ప్రజల ఆరాధ్య నటుడు, నాయకుడు నందమూరి తారక రామారావు

## -నేడు ఆయన 28వ వర్ధంతి



రాముడు, కృష్ణుడు, రావణుడు, దుర్యోధనుడు లాంటి పౌరాణిక పాత్రల్లో నటించి తెలుగు వారి గుండెల్లో చిరస్మరణీయుడిగా నిలిచిన యుగపురుషుడు ఎన్‌టిఆర్. జానపదం, సాంఘికం, పౌరాణికం అనే తేడా లేకుండా అన్ని పాత్రల్లో జీవించిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు కృష్ణా జిల్లా నిమ్మకూరులో 1923 మే 28న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు లక్ష్మయ్య చౌదరి, వెంకట రామమ్మ. ఎన్‌టిఆర్ పాఠశాల విద్య విజయవాడ మున్సిపల్ హై స్కూల్‌లో పూర్తి చేసి ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో చేరాడు. కళాశాల విద్య కొనసాగుతుండగానే మేనమామ కూతురు బసవ తారకంను వివాహ మాడి గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కాలేజీలో బిఎ చేశారు. ఎన్‌టిఆర్‌కు మొదటి నుంచి నాటక రంగంపై మక్కువ ఎక్కువ. విజయవాడ ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో చదువుతున్నప్పుడు నాగమ్మ పాత్ర వేశారు. నూనూగు మీసాలు తీసేందుకు ససేమిరా అనడంతో ఆ పాత్రకు మీసాల నాగమ్మ అని పేరు తగిలించారు. గుంటూరు క్రిస్టియన్ కళాశాలలో చదువుతున్నప్పుడు నేషనల్ ఆర్ట్ థియేటర్‌ను ఏర్పాటు చేసి జగ్గయ్య, ముక్కామల, నాగభూషణం తదితరులతో “చేసిన పాపం” వంటి నాటకాలు ఆడారు.

సినిమా రంగంపై మక్కువతో మంగళగిరిలో సబ్ రిజిస్ట్రార్‌గా చేస్తోన్న ఎన్‌టిఆర్ చెన్నై ట్రేన్ ఎక్కేశారు. తొలి అవకాశం ‘పల్లెటూరి పిల్ల’ సినిమాకు వచ్చినా విడుదలైంది మాత్రం ‘మనదేశం’ చిత్రం. షావుకారు చిత్రం తరువాత నివాసాన్ని చెన్నై థౌజండ్ లైట్స్ ప్రాంతానికి మార్చుకున్నారు. విజయావారి బ్యానర్‌పై వచ్చిన పాతళభైరవి, మల్లీశ్వరి, పెళ్లిచేసి చూడు, చంద్రహారం చిత్రాలు ఎన్‌టిఆర్‌ను తిరుగులేని నటుడిగా నిరూపించాయి. మాయాబజార్, లవకుశ, శ్రీకృష్ణార్జున యుద్ధం, భీష్మ, భూకైలాష్, నర్తనశాల, పాండవ వనవాసం, శ్రీ వెంకటేశ్వం స్వామి మహత్యం, మహా మంత్రి తిమ్మరుసు, దానవీరశూరకర్ణ చిత్రాలు విశ్వ విఖ్యాత ఎన్‌టిరామా రావును మకుటం లేని మహారాజుగా నిలబెట్టాయి. కన్యాశుల్కం, గుండమ్మకథ, అడవిరాముడు, వేటగాడు, గజదొంగ, డ్రైవర్ రాముడు, సర్దార్ పాపారాయుడు, కొండవీటి సింహం, జస్టిస్ చౌదరి, బొబ్బిలిపులి చిత్రాల్లో ఆయన విలక్షణ నటనను ప్రేక్షకులు ఎప్పటికీ మరిచిపోరు. ఎన్‌టిఆర్ నటించిన చివరి చిత్రం మేజర్ చంద్రకాంత్. తన కెరీర్లో ఆయన దాదాపు 320కి పైగా చిత్రాల్లో నటించారు. చిత్ర సీమలో నెంబర్ వన్‌గా నిలిపిన అభిమానులకు, ప్రజలకు సేవ చేయాలని తలిచిన ఎన్‌టిఆర్ తెలుగుదేశం అనే రాజకీయపార్టీ స్థాపించారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే వటవృక్షం లాంటి కాంగ్రెస్ పార్టీని మట్టికరిపించి ఆంధ్రప్రదేశ్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. తెలుగువాడి ఆత్మగౌరవం పేరుతో ప్రచార రథంపై సుడిగాలి పర్యటన చేశారు. అంతర్గత కుమ్ములాటలో కొట్టుమిట్టాడే కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ అధిష్టానం చేతిలో కీలుబొమ్మలుగా మారడాన్ని ప్రచారాస్త్రాలుగా చేసుకుని ఆయన చేసిన ప్రసంగాలు తెలుగువారి గుండెల్లో పౌరుషాగ్నిని నిలిపాయి. పేదవాడి కడుపు నింపే రెండు రూపాయలకు కిలోబియ్యం, సగం ధరకే చేనేత వస్త్రాలు, రైతన్నకు సబ్సిడీపై విద్యుత్ తదితర ప్రజాకర్షక, ప్రజా సంక్షేమ పథకాలు తిరుగులేని విజయాన్ని అందించాయి. ఆడిన మాట తప్పని “అన్న”ఎన్‌టిఆర్ అధికారంలో కొనసాగినంత కాలం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారు. నాదేండ్ల బాస్కర రావు నుంచి వెన్నుపోటు ఎదుర్కొన్న ఎన్‌టిఆర్ మరోసారి ప్రజా తీర్పు కోరి తిరుగులేని మెజార్టీ సాధించి అధికారాన్ని కైవసం చేసుకున్నారు. 1985 ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఆయన 1989 ఎన్నికల్లో ఓటమి చెందారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు చుక్కలు చూపించిన ఎన్‌టిఆర్ దేశ వ్యాప్తంగా ప్రతిపక్షాలను ఐక్యపథంలో నడిపించి నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. కేంద్రంలో తొలి సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటు చేయించారు. తిరిగి 1994లో రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక అసెంబ్లీ స్థానాల్లో విజయ దుందుబి మోగించి అఖండ మెజార్టీతో అధికారం చేపట్టారు. తెలుగు దేశం పార్టీలో అంతర్గత పరిస్థితుల కారణంగా ఎన్‌టిఆర్ నుంచి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠాన్ని హస్తగతం చేసుకున్నారు. 1996 జనవరి 18న ఎన్‌టిఆర్ గుండెపోటుతో మరణించారు. భౌతికంగా ఆయన దూరమైనా ప్రజలు, అభిమానుల గుండెల్లో చిరస్మరణీయుమైన స్థానాన్ని సంపాదించుకున్నారు.

# షర్మిలకు పదవి... ఏపీ కాంగ్రెస్ నేతలు ఓకేనా...!?

వైఎస్ షర్మిలకు ఏ అర్హత ఉందని పీసీసీ చీఫ్ పదవి ఇస్తారు అన్న ప్రశ్న రావచ్చు. నిజానికి చూస్తే ఏపీలో కాంగ్రెస్ లేకపోవచ్చు. కానీ జాతీయ స్థాయిలో ఆ పార్టీ ఉంది. పీసీసీ చీఫ్ ఒకనాడు మోజున్న క్రేజున్న పదవి. ఈ పదవి కోసం ఎంతటి ప్రయత్నాలు జరిగేవో అందరికీ తెలిసిందే. ఇదిలా ఉంటే కాంగ్రెస్ సిద్ధాంతాల ప్రకారం ఎవరైనా కూడా అంత సులువుగా ఆ పదవిలోకి రాలేరు. పార్టీలో చేరిన వెంటనే ఆ పదవి దక్కదు. కానీ షర్మిల ఇలా చేరగానే అలా పీసీసీ చీఫ్ ఇచారు. ఇంతకీ షర్మిలకు ఈ పదవిని స్వీకరించడానికి గల క్వాలిఫికేషన్స్ ఏంటి అంటే జవాబు కాంగ్రెస్ పెద్దలకే తెలియాలి అని అంటున్నారు. షర్మిల అంటే కేరాఫ్ వైఎస్సార్. వైఎస్సార్ తనయగానే ఆమెకు ఈ పదవి అని అంటున్నారు. ఇక ఆమె మూడేళ్ళ క్రితం తెలంగాణాలో పార్టీ పెట్టి తిరిగినా ఉపయోగం లేకపోయింది. ఆమె అక్కడ చాప చుట్టేసి ఏపీకి వస్తున్నారు. ఆమె పార్టీ పెట్టింది కాంగ్రెస్ ని ఆకట్టుకోవడానికా అన్న డౌట్లూ ఇపుడు వస్తున్నాయని అంటున్నారు. ఇక ఆమె తెలంగాణా ఎన్నికల్లో పోటీ చేయలేదు. కనీసం తన సీటుని తాను గెలుచుకోలేదు. ఇప్పటిదాకా ప్రత్యక్ష ఎన్నికల్లో ఆమె నిలబడలేదు. అయినా ఆమె వైఎస్సార్ వారసురాలిగా జనంలో పెట్టి రాజకీయ లబ్దిని పొందాలని కాంగ్రెస్ చూస్తోంది అంటున్నారు ఇక్కడ కాంగ్రెస్ వైఖరి కూడా బహు చిత్రం అని అంటున్నారు ఆనాడు వైఎస్సార్ సీఎం గా ఉంటూ హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలు అయితే ఆయన కుమారుడు అప్పటికే కాంగ్రెస్ ఎంపీగా ఉన్నారు, ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొని ప్రజల చేత గెలుపు ముద్ర వేసుకున్నారు.

అయినా సరే ఆయనకు పీసీసీ చీఫ్ కానీ ఏ ఇతర పదవి కానీ ఇచ్చేందుకు కాంగ్రెస్ ఆనాడు అంగీకరించలేదు ఇపుడు మాత్రం షర్మిలకు నేరుగా పీసీసీ చీఫ్ ఇస్తున్నారు అంటే అన్నకు ఎదురుగా చెల్లెలిని పెట్టి రాజకీయ యుద్ధం నడపడం అన్న కుటిల రాజనీతి కనిపిస్తోంది అని అంటున్నారు. అంతే కాదు వైఎస్సార్ రాజకీయ



వారసత్వం తమకు దక్కాలని కాంగ్రెస్ కోరిక కూడా ఇందులో కనిపిస్తోంది అంటున్నారు. ఇక వైఎస్సార్ రాజకీయ వారసత్వం ఎవరిది అన్నది ఇప్పటికే ప్రజలు నిర్ణయించి జగన్ కి ఓటేశారు. ఇపుడు ఆయన కుమార్తె వచ్చినా ఆ వైపు టర్న్ అవుతారా అన్నది చూడాల్సి ఉంది. మరో వైపు చూస్తే కాంగ్రెస్ లో ఉన్న నాయకులు అంతా వెళ్ళిపోగా కొందరు మిగిలారు. వారు రాజకీయంగా సీనియర్ నేతలు, అనేక సార్లు ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా గెలిచిన వారు ఉన్నారు. కొందరు అయితే కేంద్ర మంత్రులుగా పనిచేసిన వారు ఉన్నారు. ఏ విధంగా చూసుకున్నా రాజకీయ అనుభవంలో షర్మిల కంటే అనేక రెట్లు సీనియర్లు ఏపీ కాంగ్రెస్ లో మిగిలిన నేతలు ఉన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే.. అయినా ఇందిరమ్మ ఇంట్లోనే వారంతా షర్మిలకు పీసీసీ చీఫ్ పదవి పట్ల ఎలా రియాక్ట్ అవుతారు అన్నది కూడా చూడాల్సి ఉంది అని అంటున్నారు. షర్మిలకు పీసీసీ పీఠం అప్పగించినా ఆమెకు అంటూ ఏపీలో వర్గం ఏదీ లేదు. ఆమెకు ఏపీ కాంగ్రెస్ తో ఏనాడు ప్రత్యక్ష సంబంధాలు లేవు. ఆమె అందరినీ కలిపి పనిచేయించాల్సి ఉంది. అంతే కాదు కరెక్ట్ గా ఎన్నికల వేళ ఆమెకు ఈ పదవి దక్కింది. ఒక వైపు హై కమాండ్ ఆధిపత్యం డైరెక్షన్లు ఉంటాయి. మరో వైపు పేరుకు పదవి కానీ హై కమాండ్ ముద్ర ప్రతీ దాంట్లో ఉంటుంది. కాంగ్రెస్ రాజకీయాల్లో ఎంతో కాలం పనిచేసిన వైఎస్సార్ లాంటి వారే ఆ పార్టీలో ఆటుపోట్లకు విసిగిపోయిన సందర్భాలు ఉన్నాయని అంటారు. అలాంటిది ఒక జాతీయ పార్టీని ప్రాంతీయ స్థాయిలో నడిపే నేర్పూ ఓర్పూ షర్మిలకు ఎంతవరకూ ఉన్నాయన్నది కూడా చూడాల్సి ఉంది. కాంగ్రెస్ హై కమాండ్ డైరెక్షన్ లో సీనియర్ నేతల పర్యవేక్షణలో షర్మిల ఏపీ కాంగ్రెస్ రాజకీయ ప్రస్థానం సాగనుంది. మొత్తం మీద చూస్తే కనుక ఆమె అసలైన నాయకత్వ పటిమ ఏమిటి అన్నది ఈ పదవితో తేలనుంది అని అంటున్నారు. అలాగే కాంగ్రెస్ కూడా వైఎస్సార్ లెగసీని షర్మిల ద్వారా ఎంతవరకూ అందుకోగలదో కూడా ఈ ఎన్నికలలో తేలనుంది అంటున్నారు.





# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

## కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు జనవరి 17(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని అర్హులందరికి ప్రభుత్వ పథకాల లబ్ది అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 12 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116 ల చొప్పున రూ. 12,01,392 లను అందజేసినట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కూసుమంచి ఎంపిడివో ఆర్. రమాదేవి, ఎంపీపీలు , సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కందాళ ఉపేందర్ రెడ్డి



పాలేరు జనవరి 17(ప్రజా కలం న్యూస్) నేలకొండపల్లి మండల పరిధిలోని బుధవారం ముజ్జుగూడెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం , ఎస్సీ కాలనీ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, విగ్రహాన్ని ఆవిష్కరించిన కందాళ ఉపేందర్ రెడ్డి. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఈ దేశానికి ఒక గొప్ప ఉన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ నకరికంటి ధనలక్ష్మి, గ్రామ సర్పంచ్ ఉన్నం బ్రహ్మయ్య, మార్కెట్ చైర్మన్ నంబూరు శాంతకుమారి, రాష్ట్ర నాయకులు యాతాకుల భాస్కర్, డిసిసిబి డైరెక్టర్, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎస్సిఎల్ అధ్యక్షులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు






ములుగు ప్రతినిధి, జనవరి 17 (ప్రజా కలం):- మేడారం సమ్మక్క సారక్క చిత్ర పటం, తల్లుల ప్రసాదం (బంగారం) ఇచ్చి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కమిటీ సభ్యుడు,ములుగు జిల్లా ఇంఛార్జ్ అచ్చునూరి కిషన్, టీమ్ సభ్యులు. బుధవారం రోజున హైదరాబాద్ క్యూ న్యూస్ కార్యాలయంలో ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ములుగు జిల్లా ఇంఛార్జ్ అచ్చునూరి కిషన్ అధ్వర్యంలో... జిల్లా టీమ్ సభ్యులు మల్లన్న కు "శ్రీ మేడారం సమ్మక్క ,సారక్క తల్లుల చిత్రపటాన్ని, ప్రసాదం బంగారం, ఇచ్చి శాలువా'తో సత్కరించి" పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మాదం రజినీ కుమార్, జిల్లా టీమ్ సభ్యులు మార్త శ్రీనివాస్, రెడ్డి రఘు, వనం రవీందర్, భూశెట్టి శ్రీకాంత్, మాలోత్ యాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాక్సాఫీసు వద్ద హనుమాన్ రికార్డు...

హైదరాబాద్, జనవరి 17: డైరెక్టర్ ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన హనుమాన్ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. సంక్రాంతి సందర్భంగా జనవరి 12న విడుదలైన ఈ మూవీ ఘన విజయం సాధించింది. ఇందులో తేజా సజ్జా, అమృతా అయ్యార్ హీరోహీరోయిన్లుగా నటించారు. వరలక్ష్మి శరత్ కుమార్, వినయ్ రాయ్, సముద్రఖని కీలకపాత్రలు పోషించారు. వి?డదల కంటే ముందే ప్రీమియర్స్?తో సూపర్ హిట్ టాక్ తెచ్చుకున్న ఈ సినిమా.. ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో కలెక్షన్లతో దూసుకుపోతుంది. రోజు రోజుకీ ఈ సినిమాకు మరింత ఆదరణ లభిస్తుంది. ఇక నార్త్ లో ఈ మూవీకి అత్యధిక రెస్పాన్స్ వస్తుంది. విడుదలై నాలుగు రోజులు దాటుతున్నా థియేటర్లు మాత్రం హౌస్ ఫుల్ అవుతున్నాయి. నాలుగో రోజు సోమవారం తెలుగు రాష్ట్రాల్లో రూ.11 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. ఇక ఓవర్సీస్ లోనూ రూ. 24 కోట్లతో మొత్తంగా రూ.97 కోట్ల గ్రాస్ సాధించింది. తాజాగా ఈ చిత్రం సలార్ రికార్డ్ బ్రేక్ చేసింది.ఇప్పటివరకు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్లు వసూలు చేసింది. ఈవిషయాన్ని తెలియజేస్తూ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ట్వీట్ చేశారు. "రూ.100 కోట్ల క్లబ్ లో చేరిన మొదటి సినిమా" అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. అటు హనుమాన్ సినిమాకు హిందీలో మంచి రెస్పాన్స్ వస్తుంది. ఉత్తరాదిలో ఇప్పటివరకు రూ.16 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వసూలు చేసింది. అటు అమెరికాలోనూ హనుమాన్ సంచలనం సృష్టిస్తుంది. ఇప్పటికే 3 మిలియన్ డాలర్స్ కలెక్ట్ చేసినట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. అమెరికాలో మొదటి వారంలోనే ఈ స్థాయి వసూళు రాబట్టి సలార్, బాహుబలి రికార్డ్సు దాటేసింది హనుమాన్.ఈనెల 18వరకు సంక్రాంతి హాలీడేస్ ఉండడంతో ఈసినిమా కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. అటు అమెరికాలోనూ ఈ సినిమా కలెక్షన్స్ పెరిగే ఛాన్స్ ఉంది. ఇప్పటికే అమెరికాలో టాప్ 10 తెలుగు సినిమాల కలెక్షన్స్ లిస్ట్ లో చేరింది హనుమాన్.త్వరలోనే జపాన్, చైనా, స్పానిష్ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. సూపర్ హీరో హనుమాన్ కథను ఇతహాసంతో ముడి పెట్టి నేటివిటి మిస్ కాకుండా చూపించారు డైరెక్టర్ ప్రశాంత్ వర్మ.






# ఆత్మనగర్ లో దొంగల బీభత్సం

## - హనుమాన్ ఆలయంలో చోరీ
## - 50 తులాల వెండి నగలు చోరీ

మెట్ పల్లి, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి) :మండలం లోని ఆత్మనగర్ లో దొంగలు బీభత్సం సృష్టించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయంలో చొరబడి 50 తులాల వెండి నగలు ఎత్తుకెళ్లిన దొంగలు హుండీ పగలకపోవడంతో ఎత్తుకెళ్లి వాగు వద్ద పగలగొట్టి అందులోని డబ్బులను దొంగిలించారు. మల్లన్న ఆలయంలో హుండీ పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లారు.సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి క్లూస్ టీమ్ తో వేలిముద్రలు సేకరించారు.





# కాంగ్రెస్ లో చేరిన నెల్లూరి వీరభద్రం

## - కండువా కప్పి స్వాగతం పలికిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
## - పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించిన మంత్రి





పాలేరు జనవరి 17(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నెల్లూరి వీరభద్రం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, రాష్ట్ర రెవెన్యూ,హైజింగ్ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గట్టుసింగారం గ్రామం రాగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నాయకురాలు వెల్లంపల్లి కాంతమ్మ నివాసం కు మంత్రి వెళ్ళగా కాంతమ్మ, నెల్లూరి వీరభద్రం కుటుంబం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నెల్లూరి వీరభద్రం, ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావడం కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేశారని, భారీ మెజారిటీతో విజయం వచ్చే విధంగా కృషి చేశారని అన్నారు. మీరిచ్చిన ఈ గౌరవం ఎన్నడూ మరువలేనిదని అన్నారు. మీ కృషికి ఫలితం దక్కే విధంగా మేము పనిచేస్తామని, ప్రజారంజకంగా పరిపాలన అందిస్తామన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామినిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాల్సిన అవసరం మనందరిపై ఉంటుందన్నారు. అందుకే గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పాత, కొత్త పార్టీ నాయకులందరిని గౌరవిస్తామని, కష్టానికి తగిన ప్రతిఫలం కాంగ్రెస్ అందిస్తుందని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, చరణ్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, పెండ్ర అంజయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, జూకూరి గోపాల్, సుధాకర్ రెడ్డి, వడ్తియా సెట్రామ్ నాయక్, సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మునుగంటి రాములు, గట్టుసింగారం సర్పంచ్ నెల్లూరి ఖాదర్ బాబు, ఆలేటి రాంబాబు, కాంతారావు, గుడిపల్లి రాధాకృష్ణ, వీరారెడ్డి, చాట్ల సత్యనారాయణ, సుధాకర్, హనుమారెడ్డి, పాపారావు, ఉమా, రెడ్డిబోయిన రమణ, నాగిరెడ్డి, పాషా,ఉదయ్, లోడిగ రమేష్, రవి, శేషిరెడ్డి, రాములు, బానోతు సుఖ్య తదితరులు హాజరైయ్యారు.

# 3 నెలల్లో రీజనల్ రింగ్ కు భూసేకరణ

రంగారెడ్డి, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):

హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణను మూడు నెలల్లో పూర్తి చేయాలని సూచించారు. అడ్డంకులన్నీ అధిగమించి, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు అవతల నిర్మించ తలపెట్టిన రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియ కొంతకాలంగా పెండింగ్ లో పడింది. భారత్ మాల పరియోజన ఫేజ్ వన్ లో రీజనల్ రింగ్ రోడ్డు (ఉత్తరం) 158.645 కిలోమీటర్ల మేరకు తలపెట్టారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు తెలంగాణ రాష్ట్రం సగం వాటా నిధులు భరించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు 1935.35 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు 1459.28 హెక్టార్ల భూసేకరణ పూర్తయింది. గత ప్రభుత్వం సహాయ నిరాకరణ ధోరణి కారణంగా తొమ్మిది నెలలుగా ఈ ప్రాజెక్టు భూసేకరణలో ఎటువంటి పురోగతి లేదు. నేషనల్ హైవే అథారిటీ తో తలెత్తిన చిక్కుముడులను పరిష్కరించే ప్రయత్నం జరగలేదు. దీంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రీజనల్ రింగ్ రోడ్డుపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసేందుకు తెలంగాణను మూడు క్లస్టర్లుగా విభజించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. అవుటర్ రింగ్ రోడ్డు లోపల అర్బన్ తెలంగాణ, ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ రీజనల్ రింగ్ రోడ్డు వరకు సెమీ అర్బన్ క్లస్టర్, రీజనల్ రింగ్ రోడ్డు తర్వాత ఉన్న ప్రాంతాన్ని రూరల్ క్లస్టర్ గా గుర్తించి పరిశ్రమల స్థాపనకు కొత్త విధానాన్ని రూపొందిస్తోంది. ఇందులో భాగంగా రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేయాల్సిన అవశ్యాన్ని సీఎం అధికారులతో చర్చించారు. ఈ రహదారి పూర్తయితే రవాణా సదుపాయాలతో సెమీ అర్బన్ జోన్లో కొత్త పరిశ్రమలు రావటంతో పాటు అభివృద్ధి వేగం పుంజుకుంటుందని అన్నారు. నిలిచిపోయిన భూసేకరణను రాబోయే 3 నెలలలో పూర్తి చేయాలని, భూసేకరణతో పాటే ఆర్ఆర్ఆర్ (ఉత్తరం) పనులకు టెండర్లు పిలవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ (దక్షిణం) భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించాలని, తదుపరి భూసేకరణ ప్రణాళికను రూపొందించాలని ని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి చేసేందుకు ఆర్థికంగా ఎంత భారమైనా భరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడే ఏ కార్యాన్నైనా నిర్వహించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.

# తత్వం...బోధపడినట్లుంది...

వరంగల్, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):

లంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకంగా మారిన పార్టీ టీఆర్ఎస్. 14 ఏళ్ల పోరాటం ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం సిద్ధించింది. దీంతో ఉద్యమ సారథిగా ఉన్న కేసీఆర్ పార్టీ టీఆర్ఎస్‌ను 2014 ఎన్నికల్లో తెలంగాణ సమాజం గెలిపించింది. తెలంగాణ ఆకాంక్షలు నెరవేరుస్తారని అందరూ ఆశించారు. కానీ, ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా పాలనను సాగించారు. 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లిన కేసీఆర్? మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టారు. దీంతో రెండోసారి గతంకంటే ఎక్కువ సీట్లు ఇచ్చారు. కానీ, కేసీఆర్ అండ్ ఫ్యామిలీ అహంకారం పెరుగడం మినహా.. ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదు. దీంతో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలో నుంచి తప్పించారు. ఎదుటి పార్టీల్లో తప్పులు ఎత్తి చూపిన గులాబీ నేతలు తమ తప్పులను కూడా రైటే అన్నట్లుగా ప్రచారం చేసుకున్నారు. తెలంగాణకు తామే దిక్కు అన్నట్లుగా రాచరిక పాలన తరహాలో వ్యవహరించారు.చేతులు కాలాక ఆకులు పట్టుకున్న సమెతలా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తత్వం బోధపడినట్లు ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, మరోవైపు లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో కేసీఆర్ పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఓటమి నుంచి బయటపడి.. గెలుపు బాట పట్టేందుకు యత్నిస్తున్నారు. క్యాడర్‌కు ధైర్యం చెబుతున్నారుఇప్పటికే ఏడు ప్లామెంట్ నియోజకవర్గాల సమీక్షలు ముగిశాయి. ఈ సమీక్షల్లో మాట్లాడిన నేతల్లో చాలామంది కేసీఆర్, కేటీఈఆర్, కవిత, హరీశ్‌రావుల వ్యవహారశైలినే తప్పుపట్టారు. ఓటమికి ప్రధాన కారణం ఈ నలుగురే అని వేలెత్తి చూపారు. పదేళ్ల పాలనలో పెరిగిన అవినీతి, అరాచకాలనూ ప్రస్తావించారు. ప్రజల్లో వ్యతిరేకతను గుర్తించడంలో విఫలమ్వైనట్లు ఆరోపించారు.ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకున్న సిట్టింగులకే కేసీఆర్ మూడోసారి టికెట్లు ఇవ్వడం బీఆర్ఎస్ ఓటమికి మరో కారణమని అంటున్నారు. దీంతో అందరి వ్యాఖ్యలు వింటున్న కేటీఆర్.. వాటిని ఖండించలేక పోతున్నారు. చేసేదిలేక చివరకు కేటీఆర్ కూడా నేతల ఆరోపణలను అంగీకరిస్తున్నారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి బాధ్యత తనదే అని ప్రకటించారు. ద్వితీయ శ్రేణినేతలు, క్యాడర్ ను పట్టించుకోలేదని అంగీకరించారు.అంతేకాదు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు, రైతుబంధు పథకాలను సరిగా అమలు చయకపోవడం, రైతుబంధు పథకంలో చాలామంది భూస్వాములకు కూడా డబ్బులు వేయటంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. చేసిన అభివృద్ధి, సంక్షేమపథకాలే గెలిపిస్తాయని అనుకున్నా.. సిట్టింగులను మార్చే ఆలోచన చేయలేదని పేర్కొంటున్నారు. కాళేశ్వరంలో లోపాలు, మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ల కుంగుబాటును ప్రస్తావిస్తు పెద్దపెద్ద నిర్మాణాలు చేసినపుడు చిన్న లోపాలు సహజమే అని సమర్థించుకునే ప్రయత్నంచేశారు.మొత్తంగా బీఆర్ఎస్ ఓటమిని కేటీఆర్ అంగీకరించారు. జరిగిన తప్పులు అసెంబ్లీ ఎన్నికల్లో రిపీట్ కానివ్వమని నేతలకు హామీ ఇస్తున్నారు. ఇదిలా ఉంటే కేటీఆర్ మర్చిపోయిన విషయం ఏమిటంటే.. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. ఇప్పటికీ తమ పాలనపై వ్యతిరేకతను మాత్రం అంగీకరించడం లేదు. కాంగ్రెస్ తప్పుడు హామీలు ఇచ్చి గెలిచిందని ఆరోపిస్తున్నారు. ఈ అహంకార పూరిత మాటలు.. లోక్‌సభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు నష్టం కలిగిస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రంగంలోకి రాజస్థానీ...

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికలకు ఇంక నోటిఫికేషన్ విడుదల కాకముందే భారతీయ జనతా పార్టీ అనేక అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే పలు రాష్ట్రాలపై ఫోకస్ పెట్టింది. దక్షిణాదిన భారతీయ జనతా పార్టీకి ప్రస్తుతం గట్టి పట్టు లేని నేపథ్యంలో ఈ రాష్ట్రాలపై దృష్టి సారించింది. దక్షిణాది రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీకి కర్ణాటక తర్వాత తెలంగాణ రాష్ట్రంలోనే చెప్పుకోదగిన కేడర్ ఉంది. గత ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో ఏకంగా నాలుగు పార్లమెంటు స్థానాలను బిజెపి గెలుచుకోగలిగింది. ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో, హుజురాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల్లోనూ సత్తా చాటింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోనూ 8 స్థానాల్లో విజయం సాధించింది. ఇటీవలి ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి ఓడిపోవడం, కాంగ్రెస్ కు కూడా భారీగా స్థానాలు రాకపోవడంతో.. ఈ పరిస్థితులను అనుకూలంగా మార్చుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. ఇటీవల రాష్ట్రంలో అమిత్ షా పర్యటించినప్పుడు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కచ్చితంగా 10 సీట్లు గెలవాలని స్పష్టం చేశారు. ఆయన సమావేశం కొద్ది రోజులకే తెలంగాణ రాష్ట్రం పై ఫోకస్ మరింత పెట్టారు. కీలకమైన నిర్ణయం తీసుకున్నారు.దక్షిణ భారత దేశంలో భారతీయ జనతా పార్టీకి కీలకంగా ఉన్న తెలంగాణ రాష్ట్రానికి అమిత్ షా కొత్త ప్రధాన కార్యదర్శిని నియమించారు. రాజస్థాన్ లో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విషయంలో కీలక పాత్ర పోషించిన చంద్రశేఖర్ ను ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు.. ఇటీవల రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ నాయకులను ఒక్క తాటి పైకి తేవడంలో చంద్రశేఖర్ విజయం సాధించారు. ముఖ్యంగా వసుంధర రాజే వర్గాన్ని సముదాయించడంలో కీలక పాత్ర పోషించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ లో చాలా సంవత్సరాలు పనిచేయడంతో చంద్రశేఖర్ కు రాజస్థాన్ లో మంచి పేరు ఉంది. రాజస్థాన్ ఎన్నికల్లో పోషించిన పాత్రనే తెలంగాణ రాష్ట్రంలోనూ పోషించాలని చంద్రశేఖర్ కు అమిత్ షా ఇటీవల సూచించారు. రాష్ట్రంలో పార్టీకి సంబంధించి బలాలు, బలహీనతలను కూడా వివరించారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి ఫలితాలు అయితే వచ్చాయో? అటువంటి ఫలితాలనే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ సాధించాలని చంద్రశేఖర్ కు లక్ష్యంగా పెట్టారు.. పైగా ఇటీవల నిర్వహించిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో పది పార్లమెంటు స్థానాలు గెలవాలని అమిత్ షా పార్టీ నాయకులకు ఉద్బోధించారు. ఈసారి గెలిచి హ్యాట్రిక్ సాధించాలనే పట్టుదలతో బిజెపి నాయకత్వం ఉంది. ముచ్చటగా మూడోసారి కూడా తానే ప్రధానమంత్రి అవుతానని నరేంద్ర మోడీ పలు సమావేశాల్లో చెబుతున్నారు. ఆ భారాన్ని మొత్తం గత ఎన్నికల్లో మాదిరే అమిత్ షా పై వేశారు. అందుకు తగ్గట్టుగానే అమిత్ షా కూడా అడుగులు వేస్తున్నారు.

# విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

## తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు: 9010972526

## ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల రాధాకృష్ణ

**కడ్తాల్, జనవరి 17, (ప్రజా కలం):**
కడ్తాల్ మండలంలో గుర్లకుంట తండాకు చెందిన పాత్లావత్ హున్ని ఈరోజు ఉదయం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటీ జిల్లా సభ్యులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ వెంటనే గుర్లకుంట తండా చేరుకొని హున్ని కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం హున్ని కుటుంబ సభ్యులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్ ఎంపిటిసి లచ్చిరాం నాయక్, మంజుల చంద్రమౌళి, గోపాల్, ప్రియ రమేష్, సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, లోకేష్ నాయక్, భారతమ్మ, నరసింహ గౌడ్ రైతు కోఆర్డినేటర్ వీరయ్య ఐక్యవేదిక సంఘం అధ్యక్షుడు రాఘవేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి

**కల్వకుర్తి, ఉర్కొండ, జనవరి 17, (ప్రజా కలం):**
ఉర్కొండ మండలంలో గుడిగాని పల్లి గ్రామానికి చెందిన (1) మైసని బక్కమ్మ (2) బీమని లక్ష్మీదేవి లు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. ఈ విషయాన్ని మాధారం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి కి తెలిసిన వెంటనే బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఒక్కో కుటుంబానికి ఐదు వేల రూ.5000/- చొప్పున



ఇరు కుటుంబాలకు కలిపి మొత్తం రూ.10,000/- అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రజిత కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిది వీరాస్వామి, టైగర్ జంగయ్య, శేఖర్, బాలస్వామి, చిన్నయ్య, మైసయ్య, బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్..మజ్లీస్....

హైదరాబాద్, జనవరి 17: తక్కువ మెజార్టీతో ఎంఐఎం గెలిచిన స్థానాలపై ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ పార్టీ. అయితే ఇదే క్రమంలో తక్కువ మెజార్టీతో గెలిచిన స్థానాల్లో తమ పార్టీ బలోపేతం కోసం ఎంఐఎం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఉదయం నుంచి రాత్రి వరకు తక్కువ మెజార్టీతో గెలిచిన నియోజకవర్గాల్లోనే మకాం వేశారు అసదుద్దీన్ ఒవైసీ. పాతబస్తీలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన సమావేశంతో డైలామాలో పడింది ఎంఐఎం పార్టీ. చాదర్?ఘాట్?లోని దివాన్ బాంకెట్ హాల్?లో ముస్లింల సమస్యలపై తహ్రిక్ ముస్లిం షబ్బన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. అందులో ముఖ్య అతిథిగా ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు సమీర్ ఉల్లాహ్, మలక్‌పేట అసెంబ్లీ ఇంచార్జ్ షేక్ మహమ్మద్ అక్బర్, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీతో పాటు హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ముస్లిం షబ్బన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు తహ్రిక్ సత్కరించారు. హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎమ్మెల్యేలు లేనందున నన్ను ఇంచార్జ్ మంత్రిగా ముఖ్యమంత్రి నియమించారన్నారు. ప్రజాపాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. హైదరాబాద్ అభివృద్ధి మీద కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక పోకస్ పెట్టిందని వివరించారు. స్కూల్స్, హాస్పిటల్స్, నీటి సమస్యలు ఏవి ఉన్నా పోటీ చేసిన అభ్యర్థుల దృష్టికి తీసుకురండన్నారు. హైదరాబాద్ ఏఐసీసీ ఇంచార్జ్‌గా దీపాదాస్ మున్షీ అనుభవం ఉన్న వ్యక్తి వారి నేతృత్వంలో మరింత ముందుకు వెళ్దామని దిశానిర్ధేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రజా సమస్యలను ఇంచార్జ్‌ల ద్వారా తమ దృష్టికి తీసుకురండన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామని తెలిపారు. నెల రోజులు కూడా పూర్తి కాకముందే మీ హామీలు ఏమయ్యాయని కొందరు కాంగ్రెస్?ను విమర్శిస్తున్నారు. అయితే 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఎన్ని హామీలు నెరవేర్చారని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. డబుల్ బెడ్రూం ఏమయ్యాయి, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేదు. తాము అధికారంలోకి వచ్చిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ కింద 10 లక్షల వరకు చికిత్స అందిస్తున్నామని వివరించారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రజా పాలన ద్వారా దరఖాస్తులు స్వీకరించాం. వాటి డేటా ఎంట్రీ జరుగుతుందని పేర్కొన్నారు.








# చందన చెరువు స్థలం కబ్జా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోండి

### కార్పొరేటర్ బైగళ్ల బలమణి

**మహేశ్వరం, జనవరి 17, (ప్రజా కలం):**
మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల ఉప తహశీల్దారుని కలిసి జిల్లెలాగుడా గ్రామంలో చందన చెరువు 155 సర్వే నెంబర్ శిఖం భూమిలో అక్రమ రోడ్డు వేస్తున్న ఎస్ వై ఆర్ ఫంక్షన్ హాల్ యాజమాన్యం పైన ఫిర్యాదు చేసిన అంబెడ్కర్ నగర్ బస్తీ మాదిగ (దపు వాని భూమి ) సభ్యులు. గతంలో కూడా ఇదే విధంగా అక్రమ నిర్మాణం చేపట్టిన విషయం తెలుసుకుని అపుడు కూడా ఫిర్యాదు చేయగా మళ్ళీ కొత్తగా రోడ్డు వేస్తున్న సందర్భంలో ఫిర్యాదు చేయడం జరిగింది. 155 సర్వే నెంబర్ మొత్తం హద్దులు పాతించి అక్కడ ఉన్న అక్రమ రేకుల షెడ్ కూడా తీసేయలని కోరారు. మా పేదలు గతంలో అక్కడ వ్యవసాయం చేసారని మా భూమి మాకు ఇపించాలని సభ్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాలిగం మల్లేష్, కాల కుమార్, డి.బాలయ్య, బైగళ్ల ఓంప్రకాశ్, జంగయ్య, వెంకటేష్, మహేందర్, సహదేవ్, శ్రీనివాస్, కుమార్, విక్రమ్, కృష్ణా, దర్శన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏనుగు జంగారెడ్డి

**మహేశ్వరం, జనవరి 17, (ప్రజా కలం):** గాంధీభవన్‌లో తెలంగాణ ఇంచార్జ్ దీప్దాస్ మున్షిని మర్యాదపూర్వక కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏనుగు జంగారెడ్డి అందుగుల సత్యనారాయణ గారు మదన్పాల్ రెడ్డి సతీష్ కుమార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక కమిటీ ఎన్నిక

**గౌరవ అధ్యక్షులు బైరు రామాంజనేయులు గౌడ్, సంఘం అధ్యక్షునిగా దొడ్డమోని చంద్రం యాదవ్**


**భూదాన్ పోచంపల్లి, జనవరి 17, (ప్రజా కలం):**
తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక పోచంపల్లి మండల స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ గౌరవ అధ్యక్షులు బైరు రామాంజనేయులు గౌడ్, సంఘం అధ్యక్షునిగా దొడ్డమోని చంద్రం యాదవ్, ఉపాధ్యక్షులుగా జింకల యాదగిరి, పొన్నమని శ్రీశైలం రావుల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా చిలువేరు బాల నరసింహ ప్రజాపతి, సహాయ కార్యదర్శులుగా ముసునూరి యాదగిరి పెద్దల శేఖర్, సిలువేరు శేఖర్, కోశాధికారి చింతకింది కిరణ్ గౌరవ సలహాదారులు దుర్గం నరేష్ తంతనపల్లి వెంకటేష్ కందాల సుధాకర్ రెడ్డి, అధికార ప్రతినిధులుగా చింతల రామకృష్ణ, చీరాల ప్రకాష్, గౌరవ సభ్యులుగా సింగన బోయిన సత్యనారాయణ, కొట్టం కరుణాకర్ రెడ్డి, కొంకి లక్ష్మీనారాయణ గారు అయితేరాజు బిక్షపతి గారు మెరుగు జన్నయ్య, సీతా శ్రవణ్ కుమార్, మంగళపల్లి శ్రీహరి, కేమ విష్ణు, తదితరులని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# రాముడిని వదలని సైబర్ నేరగాళ్లు...

లక్నో, జనవరి 17: అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి కేవలం మరో 5 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఈ అద్భుత వేడుక కోసం ప్రపంచం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోంది. శ్రీరాముడి దర్శనం కోసం కోట్లాది మంది భక్తులు ఎదురుచూస్తున్నారు. అదే అవకాశంగా భక్తుల ఉత్సుకతను కొందరు సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. రాముడి పేరుతో మోసం చేస్తున్నారు. రాముడి వీఐపీ దర్శనం, విరాళాలు, ప్రసాదాల పేరుతో ప్రజల జేబులు గుల్ల చేస్తున్నారు. వాట్సాప్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా భక్తులను ట్రాప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. రామాలయానికి విరాళాల సేకరణ పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారు. ఆలయం పేరుతో విరాళాలు సేకరించేందుకు క్యూఆర్ కోడ్‌లను పంపుతున్నారు. క్యూర్ కోడ్‌తో విరాళం శ్రీరామ జన్మభూమి తీర్థం ట్రస్ట్‌కు వెళుతుందని నమ్మించి భక్తుల ఖాతాలను ఖాళీ చేస్తున్నారు. తెలియని, కొత్త మొబైల్ నంబర్‌ల నుంచి భక్తులకు అయోధ్య రామ మందిరం వీఐపీ దర్శనం పేరుతో ప్రత్యేకంగా మెస్సేజులు పంపుతున్నారు. అయోధ్య శ్రీరాముడిని ప్రత్యేకంగా వీఐపీ దర్శనం చేసుకోవాలనుకుంటే కింద ఇచ్చిన లింక్‌పై క్లిక్ చేయాలంటూ సూచిస్తున్నారు. దానిని క్లిక్ చేయడం చేస్తే ఫోన్‌లోని డేటా చోరీ చేసే ప్రత్యేకమైన యాప్ మొబైల్‌లో ఇన్‌స్టాల్ అవుతుంది. దీంతో సైబర్ నేరగాళ్లు ప్రజల బ్యాంకు అకౌంట్లను ఖాళీ చేస్తున్నారు. అలాగే రామ్ జన్మభూమి గ్రా సంపర్క్ అభియాన్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుంటే ఉచితంగా రాముని వీఐపీ దర్శనం చేసుకోవచ్చంటూ నమ్మిస్తున్నారు. వారు చెప్పిన మాటలు నమ్మితే అంతే సంగతులు. ఫోన్‌లో మాల్ వేర్ ఇన్ స్టాల్ అయ్యి ఫోన్ సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోతుంది. అంతే సెకన్లలో మీ ఖాతాలు ఖాళీ అవుతాయి. అలాగే మూడో రకం స్కాం వెలుగులోకి వచ్చింది. 'అభినందనలు, మీరు అదృష్టవంతులు, జనవరి 22న రామ మందిరంలో మీకు మీకు వీఐపీ దర్శనం కల్పించడబడింది' అంటూ మెస్సేజ్ వస్తోంది. ఇలాంటి మెసేజ్‌లపై స్పందించవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అయోధ్య రాముడి దర్శనం, ప్రసాదం గురించి మరో మోసం వెలుగులోకి వచ్చింది. ఖాదీ ఆర్గానిక్ పేరుతో ఓ వెబ్‌సైట్ భక్తుల ఇళ్లకు తొలిరోజు పూజ ప్రసాదాన్ని అందజేస్తామని చెబుతోంది. ప్రసాదం కోసం ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని కేవలం డెలివరీ ఛార్జ్ రూ.51 చెల్లించాలని సూచిస్తోంది. అయితే వెబ్‌సైట్‌లో రామమందిరంలోని ప్రసాదానికి, దానికి ఎలాంటి సంబంధం లేదని అక్కడ స్పష్టంగా రాసి ఉంది. ఈ వెబ్‌సైట్‌పై ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ (కేవీఐసీ) కేసు నమోదు చేసింది. కేవీఐసీ చైర్మన్ మనోజ్ కుమార్ ఈ వెబ్‌సైట్ గురించి స్పందిస్తూ.. ఈ వెబ్‌సైట్ పూర్తిగా నకిలీదని కేవీఐసీతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. రామ మందిరం పేరుతో జరుగుతున్న ఈ మోసాలపై విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి వినోద్ బన్సాల్ ప్రజలను హెచ్చరించారు. మోసాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలయం పేరుతో జరుగుతున్న మోసానికి సంబంధించిన చిత్రాలను గత డిసెంబర్ 31 సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రం పేరుతో కొందరు వ్యక్తులు నకిలీ ఐడీ తయారు చేసి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వివరించారు. విరాళాలు సేకరించడానికి శ్రీరామ తీర్థం ఎవరికీ అధికారం ఇవ్వలేదన్నారు. ఎవరైనా రామ మందిరం కోసం విరాళం ఇవ్వాలనుకుంటే, అయోధ్య రామ మందిర నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న శ్రీరామ జన్మభూమి తీర్థం ట్రస్ట్ అధికారిక ఖాతాకు విరాళం ఇవ్వవచ్చు. డిసెంబర్ వరకు ఆలయ ఖాతాలో రూ.3,200 కోట్లకు పైగా విరాళాలు వచ్చినట్లు ట్రస్ట్ తెలిపింది. ట్రస్ట్‌లో అందుబాటులో ఉన్న సమాచారంలో, రామ మందిరానికి ఆధ్యాత్మిక గురువు, కథకుడు మొరార్జీ బాపు అత్యధిక విరాళం అందించారని చెప్పారు. రామాలయానికి రూ.11.30 కోట్లు విరాళంగా ఇచ్చారు.

# బ్లాక్ బస్టర్ గా టీడీపీ, జనసేన ఫస్ట్ యాడ్



**కాకినాడ, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):**

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల హడావుడి మొదలైంది. ఫిబ్రవరిలో లోక్‌సభ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీంతో అధికార వైసీపీ సర్కార్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఏపీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్నాయి. ప్రధాని మోదీ ఏపీలో నిర్మించిన అకాడమీ ఆఫ్ నేషనల్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్‌ను జనవరి 16న ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. జనవరి 19 ఏపీలో నిర్మించిన భారీ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఇక ఏపీ సర్కార్.. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ఇప్పటి నుంచే వివిధ సంక్షేమ పథకాలపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలు ఇస్తోంది. వై నాట్ 175 నినాదంతో ముందుకు వెళ్తున్న జగన్.. మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు.ఇక వైసీపీ ముక్త ఏపీ లక్ష్యంగా వచ్చే ఎన్నికల్లో జనసేన, టీడీపీ కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. ఈమేరకు సీట్ల పంపకాలపైనా చర్చలు జరుపుతున్నారు ఇరు పార్టీల అధినేతలు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు. జనసేన 40 సీట్లలో పోటీ చేయాలని భావిస్తోంది. ఈమేరకు ఇటీవల చంద్రబాబు ? పవన్ కళ్యాణ్ భేటీ అయి చర్చించారు కూడా. అంతకు ముందు ఉమ్మడి మేనిఫెస్టో రూపకల్పనకు సమావేశమయ్యారు. ఎన్నికలకు అధికార వైసీపీ ఇచ్చే హామీలకు ధీటుగా టీడీపీ + జనసేన రెడీ అవుతున్నాయి. ప్రధానంగా టీడీపీ ఆరు గ్యారంటీ లు, జనసేన ఆరు హామీలపై చర్చించారు. 12 అంశాలను ఉమ్మడి మేనిఫెస్టోలో చేర్చే అవకాశం ఉంది.ఇక వచ్చే ఎన్నికల కోసం దాదాపు నెల రోజులుగా వైసీపీ క్యాంపెయిన్ చేస్తోంది. సీఎం జగన్ సభలు నిర్వహిస్తుండగా, ఎమ్మెల్యేలు, మంత్రులు పాదయాత్రలు, బస్సు యాత్రలతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ఇక ప్రచారంలో మరో కీలక అంశం మీడియా ప్రభావం. దీంతో వైసీపీ ఐదేళ్లలో అమలు చేసిన పథకాలపై టీవీలు, పేపర్లకు ప్రకటనలు ఇవ్వడం ప్రారంభించింది.

దీంతో టీడీపీ + జనసేన కూడా క్యాంపెయిన్ కు సిద్ధమయ్యాయి. ఈమేరకు సభలు, కదలి రండి పేరుతో యాత్రలు నిర్వహిస్తున్నాయి. ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాతోపాటు, సోషల్ మీడియాను కూడా క్యాంపెయిన్‌కు వీలైనంత ఎక్కువగా వాడుకోవాలని భావిస్తున్నారు.వైసీపీ పథకాలపై ఇస్తున్న ప్రకటనలకు దీటుగా టీడీపీ + జనసేన ఒక ప్రకటన రూపొందించింది. తొలి ప్రకటనే బ్లాక్‌బస్టర్ లెవల్‌లో ఉందన్న చర్చ జరుగుతోంది. నిమిషం 30 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో ప్రభుత్వ మూడు వైఫల్యాలను ప్రధానంగా చూపించారు. దుబాయ్ నుంచి ఏపీకి వచ్చిన ఓ మహిళ.. ఆటోలో సొంత గ్రామానికి వస్తున్నట్లు వీడియో తీశారు. ఆటోలో వస్తున్న ఆమె రోడ్ల దుస్థితిని తెలిపేలా నడుము విరిగిందిరా బాబు అంటూ చెప్పడం ద్వారా రోడ్ల పరిస్థితిని తెలిపింది. ఇక బంధువు ఇంట్లోకి వెళ్తూ.. బంధువు భర్త మంచాన పడి ఉండడాన్ని చూసి ఏమైందని అడగ్గా.. మద్యం తాగి ఇలా అయ్యాడని బంధువు చెబుతుంది. మద్య నిషేధం అన్నారు కదా అని అడగ్గా పొరుగు రాష్ట్రం నుంచి వచ్చే మందును ఆపడం.. నాటు సారాకు స్టిక్కర్లు వేసుకుని అమ్మడమే నిషేధం అంటే అని చెప్పడం ద్వారా మద్య నిషేధం లేదని చెప్పడంతోపాటు కల్తీ మద్యం అమ్ముతున్నారన్న విషయాలను ఈ ప్రకటనలో చూపించారు. ఒక్క దెబ్బకు మూడు పిట్టలు అన్నట్లుగా.. ఒక్క ప్రకటనతో.. వైసీపీ సర్కార్ మూడు వైఫల్యాలను టీడీపీ + జనసేన పార్టీ సంయుక్త ప్రకటనలో చూపించారు.

# ప్రచారాలల్లో పాటలే...

**నెల్లూరు, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):**

ఏపీ రాజకీయాల్లో పాటల పంచాయితీ పొలిటికల్ హీట్ పుట్టిస్తుంది. ఎలాగైనా అధికారంలోకి రావడం కోసం తమ ముందున్న అన్ని అవకాశాలను అనుకూలంగా మార్చు కుంటున్నాయి టీడీపీ,వైసీపీ,జన సేన పార్టీలు. ఇటీవల ఏపీలో అన్ని వర్గాల ప్రజలకు దగ్గర అయ్యేందుకు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. అందులో భాగంగానే పోటా పోటీగా పాటలను సిద్ధ చేసి తమ అఫిషియల్ పార్టీ అకౌంట్స్ లో రిలీజ్ చేస్తున్నాయి. ఇప్పటికే టీడీపీ, వైసీపీ, జన సేన పార్టీలు పాటలను సిద్ధం చేసి ఒక్కొక్కటి విడుదల చేస్తున్నాయి. మూడు పార్టీలు పోటా పోటీగా పాటలను విడుదల చేయడం వెనుక ప్రధాన కారణం తమకు దూరంగా ఉన్న వర్గాలను దగ్గర చేసుకోవడమే. ఇటీవల చిన్న ,పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా యూజర్స్ గా ఉన్నారు. యూట్యూబ్, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ లాంటి వాటిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీనితో మూడు పార్టీల నేతలు వాటిని తమ ప్రచార అస్త్రంగా మార్చుకున్నాయి. యూట్యూబ్ షాట్స్, ఇన్‌స్టా రీల్స్ లో వైరల్ చేసేందుకు శ్రద్ధ తీసుకున్నాయి. ప్రొఫెషనల్ మ్యూజిక్ డైరెక్టర్లు, లిరిసిస్ట్, యాక్టర్స్, సింగర్స్, ఎడిటర్స్, డీవోపీలతో పాటలు సిద్ధం చేసి ప్రజల్లోకి వెళ్ళేలా ప్రమోట్ చేస్తున్నాయి. వాటిలో ప్రత్యేకించి బాషా, యాసా, వేషం, సంస్కృతి, అభివృద్ధి, పరిపాలన, పార్టీ విధానాలు, సంక్షేమం పేరుతో మూడు పొలిటికల్ పార్టీలు ప్రచారంలో పాటలు విడుదల చేస్తూన్నాయి. అయితే ఏపీలో పొలిటికల్ పార్టీలు పాటలు సిద్ధం చేసి వాటిని తమకు అనుకూలంగా మార్చు కోవడం కొత్త అంశం కానప్పటికీ గత రెండు పర్యాయాలుగా ఎన్నికలు సమీపించే కొద్దీ పాటలు విడుదల చేస్తున్న ట్రెండ్ ఏపీ రాజకీయాల్లో పెరిగింది. గతంలో ఎన్నికల ప్రచారం కోసం ప్రజల్లోకి వెళ్ళేలా నేతల స్పీచ్‌లు, హామీలు సిద్ధం ప్రమోట్ చేస్తే ఈ మధ్య కాలంలో అందుకు బిన్నంగా స్పెషల్ సాంగ్స్ తో ప్రజల్లోకి వెళ్తున్నారు మూడు పార్టీల నేతలు.ఇ ప్పటికే టీడీపీ, జన సేన, వైసీపీ పార్టీలు పాటలు సిద్ధం చేసి మరీ తమ అఫిషియల్ పార్టీ అకౌంట్స్ లో విడుదల చేయగా ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.పోటా పోటీగా పాటలు సిద్ధం చేయడం వెనుక ప్రధాన కారణం ఏపీలో ప్రజల్లో వచ్చిన మార్పును తమకు అనుకూలంగా మార్చుకోవడం కోసమని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎపిలో ఈ కల్చర్ రావడం వెనుక భారీ స్ట్రాటజీ ఉందని అంటున్నారు . 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ముగిసిన తరువాత (రావాలి జగన్ కావాలి జగన్) అంటూ వైసీపీ విడుదల చేసిన పాట అప్పట్లో పొలిటికల్ సర్కిల్స్ సంచనలనం సృష్టించింది. ఏపీ రాజకీయాల్లో ట్రెండ్ సెట్టర్ గా జగన్ మోహన్ రెడ్డిని నిలపడంలో రావాలి జగన్ కావాలి జగన్ సాంగ్ కూడా రాజకీయాలకు దూరంగా ఉన్న చాలా మందిని దగ్గర అయ్యేలా చేసింది. ఒక దశలో రాజకీయ ప్రత్యర్థులు కూడా తమ ప్రచారంలో అలసిపోయి రావాలి జగన్ కావాలి జగన్ అనే పాటను హమ్ చేసేలా ఉందని ఆ సాంగ్ వింటుంటే నాకు కూడా గూస్ బమ్స్ వచ్చాయని ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి జేసీ ప్రభాకర్ రెడ్డి. ఆదే స్థాయిలో జగన్ గెలుపు ఉండేలా ఇంపాక్ట్ క్రియేట్ చేసిన సాంగ్ ఇప్పటికీ ట్రెండ్ సెట్టర్ గా ఉంది. నాటి నుంచి నేటి వరకు 33మిలియన్ వ్యూస్ తో దూసుకుపోతుంది. జగన్ కోసం ప్రత్యేకంగా ఐ ప్యాక్ రావాలి జగన్ కావాలి జగన్ సాంగ్ సిద్ధ చేయగా నేటికీ కూడా ప్రతి సభలో వైఎస్ జగన్ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది.ఏపీలో సాంగ్స్ రిలీజ్ చేయడం ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నాయి మూడు పార్టీలు. గత ఎన్నికలకు కొద్ది నెలల ముందే రావాలి జగన్ కావాలి జగన్ తరహాలో మరో ప్రత్యేక సాంగ్ సిద్ధం చేసి విడుదల చేసింది వైసీపీ. జగన్ కనెక్ట్స్ పేరుతో తమ అఫిషియల్ అకౌంట్లో (జెండాలు జత కట్టడం మీ అజెండా. జనం గుండెల్లో గుడి కట్టడమే జగన్ అజెండా.) (కుర్చీలో కూర్చోవడం మీ అజెండా కుర్చీలో ప్రజలు కూర్చోబెట్టడం ప్రజల అజెండా) అంటూ సాంగ్ రిలీజ్ చేసింది వైసీపీ. ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవడంతో పాటు 1మిలియన్ దిశగా దూసుకుపోతోంది. ఇక మరోవైపు టీడీపీ సైతం ప్రజల్లోకి వెళ్ళేలా ప్రత్యేకంగా సాంగ్స్ సిద్ధం చేస్తుంది. అందులో భాగంగానే తాము ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేసేలా ఒక్కో హామిపై ఒక్కో పాటను రిలీజ్ చేస్తుంది టీడీపీ. మహా శక్తి పేరుతో మహిళల కోసం టీడీపీ అమలు చేస్తామని చెప్పిన హామీలకు సంబంధించిన పాటను రిలీజ్ చేసింది.తెలంగాణ ఫోక్ సింగర్స్ డాన్సర్లతో కలిపి ఎన్నియాలో ఎన్నీయాలో అంటూ సాంగ్ సిద్ధం చేసి విడుదల చేసింది టీడీపీ. తాము అధికారంలో వస్తె ఏ హామీలు అమలు చేస్తాము అనే అంశాలను ఇందులో ప్రస్తావించింది.జనసేనా సైతం టీడీపీ, వైసీపీలకు పోటీగా పాటను సిద్ధం చేసి తమ అఫిషియల్ అకౌంట్ లో విడుదల చేసింది జన సేన (పరశురాముడు వచ్చినాడురో చూడన్నా., ప్రజల కొరకు నిలిచినాడురో పవనన్న) అంటూ స్పెషల్ సాంగ్ రిలీజ్ చేసింది.ప్రభుత్వ వైఫల్యాలపై పవన్ కళ్యాణ్ చేసిన పోరాటం ప్రభుత్వం స్పందించిన తీరును ప్రస్తావిస్తూ సాంగ్స్ సిద్ధం చేస్తుంది జన సేన పార్టీమొత్తానికి ఎపిలో ఎన్నికల సంగతి ఏమో కానీ పాటల పంచాయితీ అప్పుడే మొదలైంది. ప్రత్యర్థులను టార్గెట్ చేసేలా ఎవరికి వారు తమకు అనుకూలంగా పాటలు విడుదల చేస్తున్నారు చూడాలి మరి ఈ పాటలు ఏ మేరకు ఫలితాన్ని ఆయా పార్టీలకు ఇస్తాయో.

# జోరుగా... ప్రచారం..

గుంటూరు, జనవరి 17: ఏపీలో రాజకీయ పార్టీల ప్రచారం రోజురోజుకూ వేడెక్కుతోంది. ఇండోర్ – అవుట్ డోర్ ప్రచారంలో రెండు కీలక పార్టీలు వ్యూహాత్మకంగా దంచి కొడుతున్నాయి. ఎన్నికలకు మరో మూడు నెలలు గడువు ఉండగానే.. ప్రచార పర్వాన్ని దాదాపు ప్రారంభించేశాయి. వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రధాన ప్రతిపక్షం టీడీపీ అడుగులు వేస్తున్న విషయం తెలిసిందే. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు భారీ ఎత్తున 'రా.. కదలిరా!' పేరుతో బహిరంగ సభలు పెడుతున్నారు.

ఏ అవకాశం వచ్చినా.. ఆయన దూసుకుపోతున్నారు. తాజాగా.. 'ఏపీ వెలగాలి–కీడు తొలగాలి' కార్యక్రమాన్ని భోగిని పురస్కరించుకుని చేపట్టారు. ఇక, రా.. కదలిరా..! యాత్రలు వచ్చే రోజుల్లో మరింత ముమ్మరం కానున్నాయి.ప్రధాన ప్రతిపక్షం టీడీపీ 'ఔట్ డోర్' ఎన్నికల ప్రచారాన్ని దాదాపు ప్రారంభించేసింది. తద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి.. వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలుపు గుర్రం ఎక్కించాలనేది పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇక, అధికార పార్టీ వైసీపీ విషయానికి వస్తే.. ఈ పార్టీ ఇంకా బహిరంగ సభల? ప్లాన్ చేయలేదు. ప్రస్తుతం టికెట్ల కేటాయింపు.. మార్పులు, చేర్పుల దిశగా వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్ అడుగులు వేస్తున్నారు. అయితే సమయం వృథా చేసుకోకూడదని భావించిన వైసీపీ ఇన్‌డోర్ ప్రచారంలో దూసుకుపోతోందియూట్యూబ్ రీల్స్ నుంచి.. యూట్యూబ్ యాడ్స్ సహా.. డిజిటల్ ప్రచారాన్ని ఇప్పటికే వైసీపీ ప్రారంభిం చింది. యూట్యూబ్‌లో ఏ కార్యక్రమాన్ని చూసినా... వైసీపీ ప్రభుత్వ యాడ్స్ వచ్చేస్తున్నాయి. సీఎం జగన్ గత నాలుగేళ్లలో ఏం చేశారో.. రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో.. నాడు–నేడు, అమ్మ ఒడి, చేదోడు, రైతు భరసా ఇలా.. ప్రచారాన్ని దంచికొడుతున్నారు. యూట్యూబ్ రీల్స్ అయితే లెక్కేలేదు. అదేవిధంగా సోషల్ మీడియాలోనూ వైసీపీ ప్రచారం చేస్తోంది. అంటే ఈ టీమ్ 'ఇన్‌డోర్' ప్రచారంలో ముందుందన్నమాట.

అటు టీడీపీ ఔట్ డోర్ ప్రచారాన్ని, ఇటు వైసీపీ ఇన్‌డోర్ ప్రచారాన్ని రాబోయే రోజుల్లో మరింత విస్తృతం చేయనున్నాయనేది ఖాయంగా కనిపిస్తోంది. దీంతో ఎన్నికలకు రెండు మాసాల ముందుగానే.. టీడీపీ–వైసీపీలు ప్రచారంలో దూకుడు పెంచాయన్నది స్పష్టమైంది. మరోవైపు టీడీపీ సోషల్ మీడియా పాటల రూపకల్పన, పథకాలు, మినీ మేనిఫెస్టోపై వీడియోల రూపకల్పనలో బిజీబిజీగా ఉన్నట్టు సమాచారం. ఒక అగ్రదర్శకుడు వీటికి ప్లాన్ చేస్తున్నట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. గత ఎన్నికలకు ముందు కూడా.. టాలీవుడ్ డైరెక్టర్ బోయపాటి శ్రీను టీడీపీకి ప్రచార వీడియోలు రూపొందించారు. ఇప్పుడు ఆయనతోపాటు మరో అగ్రదర్శకుడు కూడా తోడైనట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో మరికొద్ది రోజుల్లోనే టీడీపీ కూడా ఇన్‌డోర్ ప్రచారాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. మరోవైపు, అధికార పార్టీ వైసీపీ వచ్చే నెల రెండో వారం నుంచి బహిరంగ సభలకు ప్లాన్ చేస్తోంది. ఇతమిత్థంగా ఈ రెండు పార్టీల మధ్యే ప్రచార హోరు తీవ్రతరం కానుందని స్పష్టంగా తెలుస్తోంది. ఇక, బ్యానర్లు, ఫ్లెక్సీలు, ప్రధాన మీడియా ఛానళ్లలో ప్రచారం కూడా త్వరలోనే ప్రారంభించనున్నారు. దీంతో ఎన్నికలకు రెండు, మూడు నెలల ముందే.. ఏపీలో ప్రచార వేడి పెరిగిపోవడం ఖాయంగా కనిపిస్తోంది.

# అన్న అటు... చెల్లి ఇటు.. మరి అమ్మ ఎటూ?



**విజయవాడ, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):**

ఏపీ కాంగ్రెస్ పార్టీకి వైఎస్ షర్మిల కొత్త అధ్యక్షురాలుగా నియమితులయ్యారు. ఏపీలో ఆయన సోదరుడు జగన్ మోహన్ రెడ్డి సొంత పార్టీ వైఎస్ఆర్‌సీపీ ద్వారా ముఖ్యమంత్రిగా ఉన్నారు. పార్టీ కోసం షర్మిల పాదయాత్ర సహా చాలా కష్టపడ్డారు. అయితే కారణాలేంటో తెలియదు కానీ చెల్లి షర్మిలను జగన్ దూరం పెట్టడంతో ఆమె తన రాజకీయ లక్ష్యాలను అందుకోవడానికి తెలంగాణలో పార్టీ పెట్టుకున్నారు. కానీ అక్కడి రాజకీయ పరిస్థితుల్ని చూసిన తర్వాత మనసు మార్చుకుని ఏపీకి వచ్చేశారు. తండ్రి వైఎస్ జీవితాంతం ఉన్న కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షులయ్యారు. అంటే అన్నతో చెల్లి పోటీ పడబోతున్నారు. మరి వీరిద్దరిలో తల్లి విజయలక్ష్మి మద్దతు ఎవరికి ఉండబోతోంది ?షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టినప్పుడు విజయమ్మ పూర్తి మద్దతుగా నిలిచారు. పిల్లలిద్దరూ చెరో రాష్ట్రంలో రాజకీయం చేయాలని దేవుడు రాసి పెట్టారని చెప్పుకున్నారు. తెలంగాణలో వైఎస్ఆర్‌సీపీ పోటీ చేయడం లేదు కాబట్టి అన్నా చెల్లెళ్ల మధ్య సవాల్ జరిగే అవకాశం కనిపించ లేదు.అందుకే విజయమ్మకు కూడా ఇద్దరి మధ్య ఎవరో తేల్చుకోవాల్సిన అవసరం రాలేదు. కానీ ఇప్పుడు సీన్ మారిపోయింది. షర్మిల తెలంగాణ నుంచి ఏపీకి వచ్చేశారు. షర్మిల నేరుగా తన అన్నతో ఢీకొనడానికి ఇష్టం లేకే తెలంగాణలో పార్టీ పెట్టారని గతంలో ప్రచారం జరిగిదం?.

కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాంగ్రెస్ పార్టీలో తాను స్థాపించిన పార్టీని విలీనం చేసేసి ఏపీలో తన అన్నను గట్టిగా ఢీకొనాలనే ధృఢ సంకల్పంతో షర్మిల రెడీ అయ్యారు. రాజకీయాల్లోకి వచ్చాక బలమున్న చోటే వెదుక్కోవాలి. లేకపోతే కష్టం. ఈ సూత్రం తెలియకుండా షర్మిలరాజకీయం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో ఆమె ప్రభావం దాదాపుగా లేదని ఇక ఏటూ తేల్చుకోవాలనుకుంటున్నారు కాబట్టి మొహమాటాలు వదిలేయాలని అనుకున్నారని చెబుతున్నారు. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల వంద శాతం పార్టీ కోసం పని చేసే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో పిల్లల్లో విజయమ్మ సపోర్ట్ ఎవరికి అన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకు విజయమ్మ కూతురు వైపే మొగ్గ చూపారు. కూతురుకు అండగా నిలవడమే ప్రాధాన్యతాంశంగా తీసుకున్నారు. వైసీపీ గౌరవాధ్యక్షురాలిగా రాజీనామా చేసినప్పుడు అదే చెప్పారు. ఇద్దరు బిడ్డలు రెండు రాష్ట్రాల్లో రాజకీయం చేస్తారని చెప్పారు. కానీ ఇప్పుడు ఒకరిపైకి ఒకరు రాజకీయం చేసే పరిస్థితులు వచ్చాయి. షర్మిల ఏపీకి వచ్చేయాలనే నిర్ణయం తీసుకున్న తర్వాత షర్మిలను కట్టడి చేయాలని విజయమ్మపై జగన్ ఒత్తిడి తెచ్చారన్న ప్రచారం జరిగింది. తన ఇద్దరు పిల్లలు తనకు రెండు కళ్లని విజయమ్మ చెబుతూ వస్తున్నారు. అప్పుడు ఆమె రెండు కళ్లల్లో ఏదోక కంటికే ప్రాధాన్యం ఇవ్వక తప్పదన్న వాదన వినిపిస్తోంది. షర్మిళ వైపే విజయమ్మ నిలబడితే జగనుకు నైతికంగా భారీ దెబ్బ తగిలినట్టే భావిస్తారు. ఇప్పటికే తల్లి.. చెల్లెలను పట్టించుకోవడం లేదనే విమర్శలను జగన్ ఎదుర్కొంటున్నారు. ఇక షర్మిళ నేరుగా ఏపీ రాజకీయ రంగంలోకి దూకారు కాబట్టి నేరుగా జగన్ను విమర్శించే పరిస్థితి వస్తుందిమద్దతు ఇవ్వకుండా విజయమ్మ తటస్థంగా ఉంటారని వైసీపీ వర్గాలు నమ్ముతున్నాయి. కానీ ప్రస్తుతం విజయమ్మ షర్మిల వద్దే ఉంటున్నారు. రెండు, మూడు సార్లు షర్మిలతో కనిపిస్తే.. కుమార్తెకే ఆమె మద్దతు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. ఇది సీఎం జగన్‌కు ఇబ్బందే

# కాంగ్రెస్ తో టచ్ లోకి వైసీపీ అసంతృప్తులు

**గుంటూరు, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):**

ఏపీ పై కాంగ్రెస్ పార్టీ ఫోకస్ పెట్టింది. వచ్చే ఎన్నికల్లో బలం పెంచుకోవాలని చూస్తోంది. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీ దారుణంగా దెబ్బతింది. ఒకప్పుడు 30 శాతం కంటే అధిక ఓట్లతో బలంగా ఉంటే ఆ పార్టీ.. కిందకి పడిపోయింది. ఏకసంఖ్య కూడా దాటడం లేదు. దీంతో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంది. అయితే పక్కన ఉన్న కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో మంచి విజయం నమోదు చేసుకుంది. దీంతో ఏపీపై పట్టు బిగించాలని చూస్తోంది. వైఎస్ షర్మిల ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంది.

ఏపీ వర్గాలు అందించేందుకు కసరత్తు చేస్తోంది. సరిగ్గా ఇప్పుడే ఏపీ రాజకీయాలను కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మార్చాలని షర్మిల భావిస్తున్నారు. తన రాజకీయ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని చూస్తున్నారు.ఏపీలో అన్ని రాజకీయ పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ అభ్యర్థులను మార్చి జగన్ సంచలనాలకు కారణమవుతున్నారు. ఇప్పటివరకు మూడు జాబితాలను ప్రకటించారు. 51 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో 24 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు నిరాకరించారు. వీరిలో ఆళ్ల రామకృష్ణారెడ్డి, కాపు రామచంద్రారెడ్డి లాంటి కొందరు ఎమ్మెల్యేలు పార్టీకి రాజీనామా చేశారు. కొలుసు పార్థసారథి సైతం పార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరనున్నారు. మచిలీపట్నం ఎంపీ వల్లభనేని వంశీ జనసేనలో చేరుతానని ప్రకటించారు.అటు టిడిపి, జనసేన కూటమి ఇంతవరకు అభ్యర్థులను ప్రకటించలేదు. కూటమిలోకి బిజెపి వస్తుందని అంతా భావిస్తున్నారు. ఈసారి తెలుగుదేశం పార్టీ జనసేనతో పాటు బిజెపికి కొన్ని సీట్లు త్యాగం చేయాల్సి ఉంటుంది. అయితే అవే సీట్లు అన్నది తెలియడం లేదు. సంక్రాంతి సందర్భంగా 25 మందితో జాబితాను ప్రకటించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఉమ్మడి మేనిఫెస్టోను సైతంవిడుదల చేయడానికి కసరత్తు చేస్తున్నారు. కూటమి అభ్యర్థుల ప్రకటన వచ్చిన తర్వాత చాలా రకాల మార్పులు జరిగే అవకాశం ఉంది. కొంతమంది అసంతృప్తి వ్యక్తం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే వైసీపీలోని అసంతృప్త నేతలు, సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి టచ్ లోకి వెళ్లారు. వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయం. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోయినా.. ఉనికి చాటుకునే అవకాశాలు ఉన్నాయి. 2029 లో మాత్రం కాంగ్రెస్ పార్టీ ఏపీలో క్రియాశీలకంగా మారే ఛాన్స్ కనిపిస్తోంది. అందుకే భవిష్యత్తును వెతుక్కుంటున్న చాలామంది నాయకులు కాంగ్రెస్ పార్టీని ఆశ్రయిస్తున్నారు.ఎన్నికల్లో ప్రధాన పార్టీల గెలుపోటములు కాంగ్రెస్ పార్టీపై ప్రభావం చూపనున్నాయి. ఒకవేళ వైసీపీ ఓడిపోతే మాత్రం ఆ పార్టీలోనే సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చెంతకు చేరే అవకాశం ఉంది. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకున్నా.. వీలైనంతవరకు ఎక్కువ స్థానాలు దక్కించుకున్నా.. అదే సమయంలో ఏపీలో వైసిపి ఓటమి చవిచూసినా కాంగ్రెస్ పార్టీ దశ మారినట్టే. వైసీపీ నుంచి నేతలు క్యూ కడతారు. ఏపీలో ప్రధాన ప్రతిపక్ష హోదాను కాంగ్రెస్ దక్కించుకునే అవకాశం ఉంటుంది. 2029 ఎన్నికల్లో విజయానికి చేరువయ్యేందుకు మార్గాన్ని సుగమం చేసుకునే ఛాన్స్ ఉంది.

# అనంతలో నాలుగో జాబితా టెన్షన్

అనంతపురం, జనవరి 17: అధికార వైసీపీకి సంబంధించిన మార్పులు, చేర్పులు ఏపీ రాజకీయాల్లో ఆసక్తిని పెంచేశాయి. ఇప్పటికే మూడు జాబితాలు విడుదల కాగా.. సంక్రాంతి పండగ అనంతరం మరో జాబితాను రిలీజ్ చేసేందుకు వైసీపీ అధినాయకత్వం సిద్ధమవుతోంది. ఇందులో ఇంకెన్ని మార్పులు ఉంటాయనే దానిపై సర్వత్రా ఆశక్తి నెలకొంది.ఒకట్రెండు రోజుల్లో నాలుగో జాబితా విడుదలకు రెడీ అవుతోంది. మొదటి లిస్ట్‌లో 11 మందిని మార్చగా.. సెకెండ్ లిస్ట్‌లో 27 మందిని మార్చారు. మూడో లిస్ట్‌లో 21 మంది ఇన్‌ఛార్జులను మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. మొత్తం మూడు జాబితాల్లో 59మందికి వైసీపీ అధినేత వైఎస్ జగన్ టికెట్లు ఖరారు చేశారు. ఈ నాలుగో లిస్ట్ పై అన్ని జిల్లాల్లో ఉత్కంఠ నెలకొంది. ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఇది పీక్స్‌లో ఉంది. ఇప్పటికే జిల్లాలో సగం నియోజకవర్గాలకు అభ్యర్థులు ఖరారు అయ్యాయి. మిగిలిన నియోజకవర్గాల నేతలకు టెన్షన్ మొదలైంది. ముఖ్యంగా సింగనమల, మడకశిర నియోజకవర్గాల్లో ఉత్కంఠ నెలకొనింది. ఈ రెండు నియోజకవర్గాల ఎస్సీ నియజకవర్గాలే. సింగనమల నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా జొన్నలగడ్డ పద్మావతి ఉన్నారు. ఈ నియోజకవర్గంలో అభ్యర్థిని మారుస్తారని ప్రచారం జరుగుతోంది. ఇవన్నీ కేవలం ఊహాగానాల అని టికెట్ తమదేననే ధీమాతో ఉన్నారు సిట్టింగ్ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి. మరో ఎస్సీ నియోజకవర్గం మడకశిరలో అభ్యర్థి మార్పు కన్ఫామ్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మడకశిర ఎమ్మెల్యేగా డాక్టర్ తిప్పేస్వామి ఉన్నారు. అధిష్ఠానం ఇప్పటికే ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి టికెట్ లేదు అన్న సంకేతాలు అందాయన్నది సమాచారం. మడకశిర నియోజకవర్గానికి కొత్త అభ్యర్థిగా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నేతగా, పోలీసు అధికారి సీఐ శుభకుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సీఐ శుభకుమార్ కూడా ఈ మధ్యే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిశారు. ఆ ఫోటో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోందిముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విడదుల చేస్తున్న ప్రతి జాబితాలో కూడా ఒక ఎస్సి నియోజకవర్గం అభ్యర్థిని మారుస్తూ వస్తున్నారు. సమాజీకవర్గాల వారిగా అన్ని కులాలకు సమన్యాయం చేయాలన్న ఆలోచన లతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని పార్టీ పెద్దలు చెబుతున్న పరిస్థితి. వైసీపీలో మార్పులుచేర్పులపై అసంతృప్త రాగాలు వినిపిస్తున్నా.. నిరసనలు కంటిన్యూ అవుతున్నా?

## నా-పల్లె-మూగబోయింది

పలకరింపుల పరిమళాలు పూసి,
మనసంతా ఆనందాన్ని నింపేది,
బంధాల పూలమాలలు వేసి
మాటల అక్షింతలు జల్లి
బాగోగుల హారతులిచ్చేది నా పల్లె.
కోయిలల రాగాలతో
పక్షుల కిల కిల ధ్వనులతో
పంటచేనుల నాట్యాలతో,
తీరొక్క పూల అలంకరణతో
విరాజిల్లేది నా పల్లె.
పెద్ద పెద్ద పండుగల కోసం
నా పల్లె ని గుర్తు చేస్తూ
ప్రతి ఒక్కరి ఇంటిలో,
దేవతలు సేదతిరుతూ
ఉండేవారు.. ఏ కుబేరుడు,
మా పల్లె ప్రజలంతా
ధనవంతుడు,
ఆత్మీయతలో ఆనందాలతో
సంతోషాలతో ఉండే నా పల్లె
మా పల్లె ప్రజలంతా
అదృష్టవంతుడు,
స హృదయతలో.. నా పల్లె
విరచిస్తే ఒక కావ్యం.
పాడితే ఒక సాటిలేని గానం



పండగల పబ్బాలతో ఆనందాల సంతోషాలతో ఉండే నా పల్లె ఈరోజు
పల్లె నుంచి పట్టణానికి వెళుతుంటే ఆ పల్లె తల్లి గుండె పగిలిపోతుంది
మళ్లీ ఎప్పుడు ఏ పండగ వస్తుందో నా కన్న కొడుకు నా కన్నబిడ్డలు
ఎప్పుడు వస్తారో అని ఎదురుచూస్తూ దుఃఖం
విడుస్తున్నాయి నా పల్లెలు

– శ్రీ శ్రీకాంత్

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం తనికెళ్ళ భరణి



గజ్వేల్:17 జనవరి (ప్రజా కలం (ప్రతినిధి)

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని సినీ నటుడు తనికెళ్ళ భరణి అన్నారు బుధవారం హైదరాబాద్ లో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో సినీనటుడు తనికెళ్ల భరణి చేతుల మీదుగా లయన్స్ క్లబ్ రీజియన్ క్లబ్స్ నిర్వహించిన కార్యక్రమాల చిత్రాల పోస్టర్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా తనికెళ్ళ భరణి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవలు అభినందనీయమని గజ్వేల్ లయన్స్ సభ్యులు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు అని, ప్రతి ఒక్కరు సేవా నిరతి కలిగి ఉండాలని అందుకు గొప్ప ఉదాహరణ లయన్స్ క్లబ్ అని సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ భవిష్యత్తులో నిరుపేదలకు మరింత విస్తృత సేవలు అందించాలని, మానవజన్మ సార్థకం కావాలంటే దైవభక్తి, సేవ నిరతి కలిగి ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ సెక్రటరీ సంజయ్ గుప్త, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్, రచయిత విశ్వేశ్వర్ రావు, శంకర్ నారాయణ లయన్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

## దొంగతనాలపై అప్రమత్తం

### పోలీసుల ప్రచారం

నల్గొండ : పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా ఇండ్లలో దొంగతనాలు ఎక్కువ కావడంతో.. అందరూ అప్రమత్తంగా ఉండాలంటూ గ్రామాల్లో వెరైటీ ప్రచారం జరుగుతుంది. నల్గొండ జిల్లా పరిధిలోని తిప్పర్తి మండల కేంద్రంలో.. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని.. ఇండ్లలో ఉన్న నగదు, బంగారం భద్రపరుచుకోవాలని.. పని మీద బయటకు వెళ్లిన ఫంక్షన్ లో ఇతర అవసరాల కోసం ఇల్లు విడిచి ఒకటి రెండు రోజులు దూరం వెళ్లిన.. ఇంటి పక్క వారికి సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నట్లు.. గ్రామ పంచాయితీ ట్రాక్టర్కు మైకు పెట్టి ప్రచారం చేయం అందరిని ఆకట్టుకుంటుంది.

## కాటేదాన్ లో అగ్నిప్రమాదం

రంగారెడ్డి : మైలర్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే బద్వేల్ నేతాజీ నగర్ లోని ఏషియన్ బ్యారెల్స్ కంపెనీ లో మంటలు చెలరేగాయి. మంటలకు తోడు నల్లటి పొగ దట్టంగా అలుముకుంది.

స్థానికులు అగ్నిమాపక సిబ్బంది తో పాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది. హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. రెండు గంటలు శ్రమించి మంటలను ఆర్పి వేసారు. విద్యుత్ ఘాతంతో అగ్నిప్రమాదం జరిగింది. ఈ పరిశ్రమకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు గుర్తించారు.

## ముంబైలో విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు

ముంబై:(ప్రజా కలం (ప్రతినిధి) జనవరి 17

విద్యార్థులు భవిష్యత్తులో అన్ని రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగడానికి పౌర సంఘాలు తమ వంతు కృషి చేస్తుంటాయి. అందులో భాగంగా ముంబైలోని




ప్రఖ్యాత ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ హై స్కూల్, జూనియర్ కాలేజీ పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (ఏఈఎస్ఏ) చే విద్యార్థులకై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. దాదర్ నాయిగావ్ లోని పద్మశాలి యువక సంఘంలో జరిగిన ఈ సదస్సులో పెద్ద సంఖ్యలో పూర్వ విద్యార్థులతోపాటు ప్రస్తుత విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రాఫర్డ్ విల్సన్ డిసౌజా విద్యార్థులకు 2గంటలపాటు పరీక్షలకు సిద్ధమయ్యే వారికి మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా "మైండ్ పవర్తో అధిక స్కోర్" అనే అంశంపై రాబోయే పరీక్షలకు సిద్ధమయ్యే విధానాలపై సులభంగా వివరించారు. మరోవైపు ఏఈఎస్ఏ అధ్యక్షులు గంజి సుదర్శన్ మాట్లాడుతూ తాము చదువుకునే విద్యార్థులకు, చదివిన స్కూల్ కు తమవంతు సహాయం ఎప్పుడూ చేస్తుంటామంటూ aes-alumni.com వెబ్సైట్ ప్రారంభించారు. మరో మేధావి కమటం రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు సహాయ సౌకర్యాలు అందజేయడం తమ నైతిక బాధ్యతగా గుర్తిస్తున్నామని, విద్యార్థులకు జీవితంలో ఉపయోగపడే "కేరియార్ గైడెన్స్ బుక్లెట్" ఉచితంగా అందజేశారు. అందులో ఉన్న ఎంట్రెన్స్ పరీక్షలు, స్టేట్ సెంట్రల్ జాబ్స్ ఎలా పొందాలన్న విషయాలపై క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఎస్ఏ కోశాధికారి రాజమహేంద్ర పారిపల్లి, కార్యదర్శి గాలిపెల్లి లక్ష్మణ్, రాకేశ్ మండల, కొండ శ్రీనివాస్, పొన్న శ్రీనివాస్ తదితర్లు పాల్గొన్నారు.

# మైండ్ గేమ్ లో మూడు పార్టీలు

**హైదరాబాద్, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):**

రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. బీఆర్ ఎస్ ను ఓడించి, రాష్ట్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకుంది. కానీ ఆ పార్టీకి మొదటి రోజు నుంచి ప్రభుత్వం కూలిపోతుందనే హెచ్చరికలు వినిపిస్తూనే ఉన్నాయి. అందుకే రేవంత్ రెడ్డి కూడా తమ పార్టీ ఎమ్మెల్యేలకు గాలం వేయాలని బిఆర్ఎస్ ప్రయత్నిస్తే, తాను కూడా తగ్గే ప్రసక్తి ఉండదని మీడియా ముఖంగా హెచ్చరికలు కూడా జారీ చేశారు. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఏం జరిగినా లోక్ సభ ఎన్నికలు కీలకం. అందకే మైండ్ గేమ్ పాలిటిక్స్ ప్రారంభించారన్న అభిప్రాయం వినిపిస్తోంది. తెలంగాణాలో మూడు ప్రధాన పార్టీలకూ లోక్ సభ ఎన్నికలు ఎంతో కీలకమైనవి. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన బిఆర్ఎస్.. లోక్ సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలుచుకుని, పోయిన ప్రతిష్ఠను నిలబెట్టుకోవాలనే పట్టుదలతో ఉంది. అందులోభాగంగా కేసీఆర్ కూడా పార్లమెంటుకు పోటీ చేయాలని ఆలోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆయనతోపాటే కేటీఆర్, హరీశ్ రావు కూడా లోక్ సభ ఎన్నికల బరిలోకి దిగుతారని తెలుస్తోంది. అగ్రనాయకులు పోటీ చేయడంవల్ల పార్టీ కేడర్ లో నూతనోత్సాహం వస్తుందనీ, పార్టీకి చెందిన మిగిలిన అభ్యర్థులు కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తారన్నది కేసీఆర్ వ్యూహం. రానున్న లోక్ సభ ఎన్నికల్లో సత్తా చూపించకపోతే, క్యాడర్ నిరుత్సాహ పడటంతోపాటు కొందరు ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి దూకే ప్రమాదం లేకపోలేదని సీనియర్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కప్పల తక్కెడలాంటి పార్టీని రేవంత్ తనదైన శైలిలో ఏకతాటిపై రేవంత్ నడిపిస్తున్నారు.

పార్టీ అధిష్ఠానం వద్దకు వెళ్లినప్పుడల్లా ఉప ముఖ్యమంత్రి భట్టిని వెంటబెట్టుకుని మరీ వెళ్తున్నారు. సహచర మంత్రులకు, ఎమ్మెల్యేలకూ తగిన ప్రాధాన్యమిస్తూ, పార్టీలో అసమ్మతులకూ, అసంతృప్తులకూ చోటివ్వకుండా చూసుకుంటున్నారు. త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయబోతున్నారు. పార్టీ ఇచ్చిన హామీలను పట్టాలెక్కించేందుకు ప్రయత్నిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ కు ఎంతో కీలకం. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించలేకపోతే, పార్టీలో అసమ్మతులు, అలజడులు తప్పకపోవచ్చు. ఈ ప్రమాదాన్ని గ్రహించిన రేవంత్? పార్టీ అధినేత్రి సోనియాగాంధీని తెలంగాణానుంచి పోటీ చేయించేందుకు పావులు కదుపుతున్నారు. దీనికి సోనియా కూడా సూత్రప్రాయంగా అంగీకరించినట్లు కనబడుతోంది. అదే జరిగితే కాంగ్రెస్ కు ప్లస్ పాయింటేనని చెప్పవచ్చు. క్యాడర్ లోనూ, పార్టీ నాయకుల్లోనూ నూతనోత్సాహం వస్తుంది. బీజేపీ కూడా తెలంగాణాలో లోక్ సభ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ను తప్పించి ఘోర తప్పిదం చేసిన బీజేపీ, లోక్ సభ ఎన్నికల్లో స్వయంకృతాపరాధాలకు చోటు ఇవ్వకుండా జాగ్రత్త పడుతోంది. గత లోక్ సభ ఎన్నికల్లో నాలుగు ఎంపీ సీట్లను గెలుచుకున్న బీజేపీ, ఈసారి మల్కాజ్ గిరి, జహీరాబాద్ స్థానాలపైనా దృష్టి పెట్టింది. రానున్న లోక్ సభ ఎన్నికలకోసం రాజస్థాన్ కు చెందిన సీనియర్ నేత చంద్రశేఖర్ ను తెలంగాణ రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శిగా నియమించింది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయం వెనుక చంద్రశేఖర్ కృషి ఎంతో ఉంది. లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మూడు ప్రధాన పార్టీలు మైండ్ గేమ్ కు తెరలేపాయి. ప్రత్యర్థుల ఓటు బ్యాంకును కొల్లగొట్టడమే ధ్యేయంగా ఒకదానిని మించి మరొకటి మైండ్ గేమ్ ఆడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో కొందరు ఎమ్మెల్యేలు కేసీఆర్ తో టచ్ లో ఉన్నారనీ, ఏ క్షణాన్నయినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేసీఆర్ కూలుస్తారని సంజయ్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ పై విరుచుకుపడటం ద్వారా బీఆర్ఎస్ తమకు దగ్గర చుట్టం కాదని స్పష్టం చేయడమే బండి సంజయ్ లక్ష్యం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో నిరాశ చెందిన పార్టీ కేడర్ ను కూడగట్టి, లోక్ సభ ఎన్నికల్లో గెలిచే ఉద్దేశంతో బిఆర్ఎస్ మైండ్ గేమ్ కు తెరతీసింది. సీనియర్ నేత కడియం శ్రీహరి చేసిన వ్యాఖ్యలు ఇందులో భాగమే. 'పార్టీ కార్యకర్తలు ఏడాది ఓపికపడితే మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటవుతుంది. సింహం రెండడుగులు వెనక్కి వేసిందంటే అందుకు కారణం, లక్ష్యంపై లంఘించడానికే. కేసీఆర్ కూడా అలాగే తిరిగివస్తారు' అంటూ పార్టీ కేడర్ ను ఉత్సాహపరిచే ప్రయత్నం చేశారు. పైగా ఆయన కొన్ని లెక్కలు కూడా చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ఉన్న 39 సీట్లకు, ఎంఐఎం ఏడు సీట్లు, బిజెపి 8 సీట్లు కలిపితే మొత్తం 54. మరికొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను లాగేస్తే, ప్రభుత్వం ఏర్పాటు చేయడం కష్టమేమీ కాదు' అన్నారాయన. ప్రజాస్వామ్యబద్ధంగా గెలిచి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పార్టీని గద్దె దించితే, అప్రతిష్ఠ మూటగట్టుకోవాల్సి ఉంటుందన్న విషయం ఆయనకు తెలియనిది కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నెల రోజులైనా కాకముందే కేటీఆర్, హరీశ్ కూడా ఆరోపణలు సంధించడం మొదలుపెట్టారు.

నిజానికి, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వానికి కాస్త సమయం ఇవ్వాలనేది వారికి తెలియని విషయం కాదు. కానీ, లోక్ సభ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో చేతులు కట్టుకుని కూర్చుంటే, కేడర్ మరింత నిరుత్సాహ పడుతుందనేది వారి ఆలోచన. అందుకనే రుణమాఫీ, ఐదు హామీల అమలు వంటి అంశాలపై అధికార పార్టీపై ఆరోపణలు గుప్పిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలకు నోటిఫికేషన్ కూడా వెలువడకముందే, పార్టీలు ఇంత దూకుడుగా ఉన్నాయి. ఎన్నికలవేడి రాజుకున్నాక, ఈ మైండ్ గేమ్ మరింత తీవ్రతరం అవుతుంది. ఎవరు పైచేయి సాధిస్తే వారికి మెరుగైన ఫలితాలు రావొచ్చు

## ఇవిఎం వద్దు బ్యాలెట్ పేపర్ ముద్దు

### పై ఆందోళనకారుల అరెస్ట్

ముంబై:(ప్రజా కలం (ప్రతినిధి) జనవరి 17

"ఇవిఎం వద్దు బ్యాలెట్ పెపర్ ముద్దు" ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి అంటూ భారత్ ముక్తి మోర్చ (బిఎంఎం) అధ్వర్యంలో ముంబైలో భారీ ఊరేగింపును మహారాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని కార్యకర్తల్ని అరెస్ట్ చేసింది. మంగళవారం



సాయంత్రం తూర్పు సాంత్రకృజ్ గావ్ దేవి ప్రాంతం నుంచి బాంద్రా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయమైంది. దాని ప్రకారం ఆందోళనకారులు ఓ చోట నిరసన తెలుపుతున్న తరుణంలో స్థానిక వాకోల పోలీస్ స్టేషన్ నుంచి పోలీసులు వచ్చి 17మంది కార్యకర్తల్ని నిర్బంధించారు. అయితే నగరంలో కొనసాగుతున్న ప్రత్యేక "ముంబై పోలీస్ 188 చట్టం" ప్రకారం వారిని అరెస్ట్ చేశామని పోలీస్ లు తెలిపారు. ఈ సందర్భంగా బిఎంఎం కు చెందిన ఓ నాయకులు మాట్లాడుతూ అరెస్ట్ లతో తమ న్యాయమైన దేశవ్యాప్త ఉద్యమం ఆగదని, ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్య అంటూ ఖండించారు. దీనిని ఆపడానికి పై నుంచి మహారాష్ట్ర హోంమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ హస్తం ఉందని ఆయన ఆరోపించారు. ఇవిఎం పట్ల సుప్రీం కోర్టు దేశ ప్రజలకు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని, లేనిచో ప్రజలు తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తారని ఆందోళనకారులు ప్రకటించారు.

# మెదక్ లక్ష్యంగా అడుగులు

**మెదక్, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):**

రాష్ట్రంలో ప్రభుత్వంను ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎలాగైనా పెద్ద ఎత్తున్న ఎంపీ సీట్లను గెలవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగానే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ లోక్‌సభ స్థానాన్ని గెలవాలని నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే మెదక్ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే బాధ్యతను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాపై పెట్టిందట కాంగ్రెస్ అధిష్టానం. ఇప్పటికే ఆయనను మెదక్ లోక్ సభ ఎన్నికల కోఆర్డినేటర్‌గా నియమించారు. కానీ ఇక్కడ పార్టీ పరిస్థితి చూస్తే మాత్రం కొంత ఇబ్బందికరంగానే ఉన్నదని, సీరియస్‌గా తీసుకోకపోతే కష్టమే అని గుర్తించిన మంత్రి ఇప్పటి నుండే వ్యూహ రచనలు చేస్తున్నారట.మెదక్ ఎంపీ సీటు అనేది చాలా హాట్ సీట్ కావడంతో అన్ని పార్టీలు ఇక్కడ గెలవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇప్పటికే అందరి చూపు ఈ పార్లమెంట్ స్థానం పై ఉంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌అధిష్టానం మెదక్ లోక్ సభ స్థానంపై ప్రత్యేక దృష్టి సారించి, ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహాకు మెదక్లోక్సభ స్థానంలో కాంగ్రెస్పార్టీని గెలిపించే బాధ్యతలు అప్పగించిందట. ఇక్కడ ప్రియాంక గాంధీని పోటీలో ఉంచాలని అధిస్థానం ఆలోచనలు చేస్తుందట. మెదక్ లోక్సభ నియోజకవర్గ పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 6 చోట్ల బీఆర్ఎస్ విజయ కేతనం ఎగురవేసింది. సంగారెడ్డి, పటాన్చెరు, నర్సాపూర్, గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట బీఆర్ఎస్అభ్యర్థులు గెలుపొందగా, కేవలం ఒక్క మెదక్అసెంబ్లీ స్థానంలో మాత్రమే కాంగ్రెస్అభ్యర్థి గెలిచారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్రావు, మెదక్ మాజీ ఎంపీ కొత్త ప్రభాకర్రెడ్డి ఎమ్మెల్యేలుగా గెలిచిన గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక అసెంబ్లీ స్థానాల్లో బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు లభించిన ఓట్లలో భారీ వ్యత్యాసం ఉంది. ఈ నేపథ్యంలో మెదక్ లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు అంత సులువయ్యే పరిస్థితి కనిపించడం లేదట. ఈ విషయాన్ని గమనించిన మంత్రి దామోదర రాజనర్సింహ మెదక్ పార్లమెంట్ పై సీరియస్ గా ఫోకస్ పెట్టారట. ఎప్పటికప్పుడు మెదక్ పార్లమెంటు పరిధిలో ఉన్న నేతలతో టచ్ లో ఉంటున్నారటరెండున్నర దశాబ్దాల కాలంగా మెదక్ పార్లమెంటు స్థానంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు పట్టు బిగించి వరుస విజయాలతో మెదక్ లోక్సభ స్థానంలో పాగా వేశాయి. 1998లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత బాగారెడ్డి ఎంపీగా గెలుపొందగా, ఆ తర్వాత మళ్లీ ఇప్పటి వరకు కాంగ్రెస్ ఈ స్థానంలో గెలవలేదు. 2009 ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసిన విజయశాంతి ఎంపీగా గెలుపొందారు. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్, 2019లో అదే పార్టీకి చెందిన కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా గెలుపొందారు. ఇలా మెదక్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ కంచుకోటగా మార్చుకుంది. మరో వైపు మాజీ మంత్రి హరీష్ రావు కూడా మెదక్ ఎంపీ స్థానంలో బీఆర్ఎస్ గెలిచేలా కార్యకర్తలకు దిశ నిర్దేశం చేస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికలు అయిపోగానే మెదక్ పార్లమెంటు పై ఫోకస్ పెట్టి గ్రౌండ్ వర్క్ చేస్తున్నారట మాజీ మంత్రి హరీష్.ఈ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న మరో సమస్య గ్రూప్ పాలిటిక్స్. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో ఓటమి పాలుకావడానికి, కాంగ్రెస్నాయకులందరు కలిసికట్టుగా పని చేయకపోవడమేనట. చాలామంది నేతల్లో ఓవర్కాన్ఫిడెన్స్, కొన్ని చోట్ల నాయకుల మధ్య వర్గ, విబేధాలలే ఓటమికి కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుందట. ముఖ్యంగా సిట్టింగ్స్థానమైన సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందడం ఆ పార్టీకి పెద్ద షాక్ఇచ్చింది. ఈ క్రమంలో మెదక్ లోక్సభ స్థానంలో గెలుపొందాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుని, తదనుగుణంగా లోపాలు సరిదిద్దుకోవాలని కొంతమంది పార్టీ సీనియర్లు మంత్రి దామోదర రాజనర్సింహ ముందు పదే పదే చెప్తున్నారట..మెదక్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలంటే, కాంగ్రెస్నాయకులందరిని ఏకతాటి మీదకు తీసుకురవడం అనేది, ప్రస్తుతం దామోదర రాజనర్సింహ ముందు ఉన్న పెద్ద టాస్క్. ఇది చేస్తే కానీ మెదక్ పార్లమెంటు స్థానంలో ఆశించిన ఫలితం దక్కదన్న అభిప్రాయం వ్యక్తమవుతోందట. దీనికి తోడు ఎంపీ ఎన్నికలలోపు కాంగ్రెస్ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇంకా అమలులోకి రాలేదు. వచ్చే ఎన్నికల్లో ఇదే విషయాన్ని ప్రతిపక్షాలు వారి ప్రచార అస్త్రాలుగా మార్చుకునే అవకాశం లేకపోలేదని, ఇవన్నీ చూస్తూ ఉంటే, లోక్సభ నియోజకవర్గ కో ఆర్డినేటర్గా నియమితులైన మంత్రి దామోదర రాజనర్సింహాకు ఇది ఒక్క పెద్ద టాస్క్ అని, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం దామోదర రాజనర్సింహ ఎలాంటి వ్యూహ రచన చేస్తారన్న దాని పై మెదక్ పార్లమెంటు పరిధిలో సర్వత్రా ఆసక్తి నెలకొం

## రామకోటి ముగ్గులపోటీ విజేతలకు బహుమతుల ప్రధానం

### రామకోటి సంస్థ సేవా కార్యక్రమాలు అద్భుతం - ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

గజ్వేల్:17 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

హిందువులు పవిత్రంగా జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో తాలూకాస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలో 436 మంది మహిళలు పాల్గొన్నారు.ప్రథమ బహుమతి వేములవాడ చందన, ద్వితీయ బహుమతి తీర్థాల విజయలక్ష్మీ, తృతీయ బహుమతి ప్రొద్దుటూరి ప్రేమావతి విజేతలుగా నిలిచారు. వీరికి ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి చేతుల మీదుగా బుధవారం కృష్ణాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి మాట్లాడుతూ తెలుగు సాంస్కృతిక, సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా ముగ్గులు ఉన్నాయన్నారు. రామకోటి సంస్థను స్థాపించి ధార్మిక, సామాజిక కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్న రామకోటి రామరాజును కృషి, పట్టుదల ఆమోఘం అని అభినందించారు. 50మందికి కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు, కృష్ణాలయం అధ్యక్షులు ఎలగందుల రాంచంద్రం, దూబకుంట మెట్రాములు, అత్తెల్లి లక్ష్మయ్య, ధార రాంచంద్రం, ఉప్పల మధు, నేతి నాగేంద్రం పాల్గొన్నారు.






## లుఫ్తాన్సా హైదరాబాద్ నుండి ఫ్రాంక్‌ఫర్ట్ కు

# నేరుగా విమానాలు

**- కరోనా అనంతర కాలంలో భారతదేశం లుఫ్తాన్సా కు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన మార్కెట్**

**- కొత్త 787 డ్రీమ్‌లైనర్ విమానంలో అత్యాధునిక ప్రయాణ అనుభవం**

**- హైదరాబాద్‌ను యూరప్‌ను కలుపుతూ కొత్త సర్వీస్ జనవరి 17 నుండి ప్రారంభం**

హైదరాబాద్, జనవరి 17 (ప్రజాకలం ప్రతినిధి):

భారతదేశం పట్ల తన నిబద్ధతను మరింత పెంచుకుంటూ, ఉపఖండంలో తన ఉనికిని పెంపొందించు కుంటూ, జర్మన్ ఎయిర్‌లైన్స్ లుఫ్తాన్సా భారతదేశంలోని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదు మరియు జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ నుండి ప్రత్యక్ష సేవలను ప్రకటించడం పట్ల సంతోషిస్తోంది. ముత్యాలు మరియు వజ్రాల వ్యాపారంలో చారిత్రక ప్రాధాన్యత కారణంగా ఒకప్పుడు ముత్యాల నగరంగా పిలువబడే హైదరాబాద్, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపారులకు చాలా కాలంగా కేంద్రంగా ఉంది. నేడు, హైదరాబాద్ భారతదేశ 4వ అతిపెద్ద నగరం. అభివృద్ధి చెందుతున్న భారతీయ సాంకేతిక, ఏరోస్పేస్, ఫార్మా హబ్. గూగుల్ & మైక్రోసాఫ్ట్ అలాగే బోయింగ్ & ఎయిర్‌బస్‌తో సహా ప్రధాన బహుళజాతి కంపెనీల బలమైన ఉనికిని కలిగి ఉంది. సంపన్న రాష్ట్రంలో అభివృద్ధి చెందుతున్న రాజధాని నగరంగా, హైదరాబాద్ మరియు తెలంగాణ రాష్ట్రం రెండూ నేడు భారతదేశ ఆర్థిక విజయానికి దోహదపడ్డాయి. ఇన్వెస్ట్‌మెంట్ హబ్ మరియు ఇన్నోవేషన్‌కు కేంద్రంగా హైదరాబాద్ తన సుసంపన్నమైన చరిత్ర యొక్క పాత-ప్రపంచ ఆకర్షణను 21వ శతాబ్దపు భారతదేశ చైతన్యంతో మిళితం చేస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ జార్జ్ ఎట్టియిల్, సీనియర్ డైరెక్టర్ - దక్షిణాసియా, లుఫ్తాన్సా గ్రూప్ భారతదేశంలోని ప్రముఖ యూరోపియన్ క్యారియర్‌గా, లుఫ్తాన్సా ఇప్పుడు జర్మనీ నుండి దేశంలోని 5 గమ్యస్థానాలకు ప్రత్యక్ష కనెక్షన్‌లను నిర్వహిస్తోంది, హైదరాబాద్-ఫ్రాంక్‌ఫర్ట్ దాని గ్లోబల్ నెట్‌వర్క్‌కు తాజా చేరిక. ప్రపంచవ్యాప్తంగా లుఫ్తాన్సాకు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన మార్కెట్‌గా, భారతదేశంలో సామర్థ్య పెరుగుదల కరోనా ముందుకాలపు స్థాయిలను మించి పోయింది. అని అన్నారు. "మా కొత్త హైదరాబాద్-ఫ్రాంక్‌ఫర్ట్ సర్వీస్‌తో మేం ఇప్పుడు భారతీయ ప్రయాణీకులకు యూరప్‌లోని మా హబ్‌లకు వారానికి 64 విమానాలను అందిస్తాం.

ఐరోపా ఖండంలోని అతి పెద్ద నెట్‌వర్క్ కు తదుపరి కనెక్షన్‌లను మేం హైదరాబాద్‌ను ప్రారంభించినప్పుడు, భారతదేశానికి మా సామర్థ్యం 14% పెరిగింది (2019కి సంబంధించి). ఇది లుఫ్తాన్సాకు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన మార్కెట్‌గా మారింది. దక్షిణ భారతదేశం యొక్క పెరుగుతున్న ఔచిత్యాన్ని గుర్తించి, బెంగుళూరు-మ్యూనిచ్ మరియు ఇప్పుడు హైదరాబాద్-ఫ్రాంక్‌ఫర్ట్ సర్వీసులతో, మేం గత 3 నెలల్లో 2 కొత్త మార్గాలను ప్రారంభించాం. లుఫ్తాన్స గ్రూప్‌కు భారతదేశం యొక్క బలమైన ప్రాముఖ్యతను ప్రదర్శిస్తాం." భారతదేశంలో 700 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు మరియు దేశంలో 60ం సంవత్సరాల వారసత్వంతో, లుఫ్తాన్సా భారతదేశ నిరంతర వృద్ధిగాథలో సమగ్ర పాత్ర పోషించడానికి కట్టుబడి ఉంది.

## భిక్కనూరులో అయోధ్య శ్రీరాముడి

# అక్షింతల వితరణ

**- ఎల్లారెడ్డి రామాలయం నుండి బైక్ డీజే తో ర్యాలీగా అక్షింతలను తీసుకువచ్చిన గ్రామస్తులు**



ఎల్లారెడ్డి జనవరి 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో బుధవారం గ్రామస్తులు అయోధ్య శ్రీరాముడి పూజిత అక్షింతలను ఇంటింటికి తిరుగుతూ వితరణ చేశారు. అంతకుముందు ఎల్లారెడ్డి పట్టణంలోని రామాలయంలో ఉంచిన అక్షింతలను గ్రామస్తులు బైక్ ర్యాలీగా వెళ్లి డీజే పాటల మధ్య గ్రామానికి తీసుకువచ్చారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ఉంచి ప్రత్యేక పూజలు చేసి, ఇంటింటికి తిరుగుతూ పూజిత అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్, గ్రామ పెద్దలు వినోద్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, గోనె కిష్టయ్య, యువకులు సృజన్ గౌడ్, వినోద్, విష్ణు, నాగరాజు, చంటి, మహేందర్, శ్రావణ్, సత్యనారాయణ, నవీన్, కృష్ణ, అనిల్ మనోజ్, సన్నీ, మహేష్, చందు అరవింద్, నృజన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ భగలాముఖి అమ్మవారి అష్టమి పూజ



ఎల్లారెడ్డి జనవరి 17 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ప్రముఖ జ్యోతిష్య పండితులు క్రాంతి పటేల్ నివాసంలో కొలువుదీరిన శ్రీ భగలాముఖి అమ్మవారి అష్టమి పూజా కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఠంలో ఉదయం 9 గంటల నుండి అమ్మవారికి అష్టమి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. అమ్మవారికి భక్తుల చేత మంత్రంతో సంకల్పం చేయించి, మహిళల చేత అమ్మవారి భక్తి గీతాలు పారాయణం చేయిస్తామన్నారు. అలాగే అమ్మవారికి పలు రకాల అభిషేకాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ అష్టమి పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఆశీర్వాదాలు పొందాలని ఆయన సూచించారు.

## వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేస్తా ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి

హన్మకొండ జనవరి 17 ప్రజా కలం ప్రతినిధి

హన్మకొండ ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో భీమారం లోనీ రోడ్డు మధ్యలో ఉన్న చెట్లను ప్రవేటు వ్యక్యులతో తొలగించారు. ఈ సంధర్బంగా హన్మకొండ ట్రాఫిక్ సిఐ సీతా రెడ్డి యస్ఐ మహేందర్ లు మాట్లాడుతూ హన్మకొండ వరంగల్ హైవే రోడ్డు మధ్యలో విపరీతంగా చెట్లు పెరగడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెరిగిన చెట్లు వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటినీ తొలిగిస్తున్నామని,చెట్లు ఎక్కువగా పెరగడంతో సరిగా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగి, ముత్యువాత పడతారని ,ముందు జాగ్రత్తగా చెట్లను తోలిగిస్తున్నమని అన్నారు.



## తీగుల్ లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

గజ్వేల్ నియోజకవర్గం:17 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా బుదవారం గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలో ఏర్పాటు చేశారు బ్యాంక్ అధికారులు, మెడికల్ అధికారులు గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు జన్ ధన్ యోజన ముద్ర లోన్లు కిసాన్ సామాన్ యోజన మరియు ఆరోగ్య భీమా జీవన్ జ్యోతి లాంటి పథకాల గురించి మరియు





గ్రామాల్లో క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వం చేపడుతున్న సేవల గురించి అధికారులు వివరించారు ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వ సేవలను పథకాలను ఉపయోగించుకొని ఆరోగ్యంగా ఆర్థికంగా ముందుకు వెళ్లాలని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి కుడిక్యాల రాములు, బీజేపీ పార్టీ సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గర్నేపల్లి కృష్ణమూర్తి, కొట్టాల మల్లేష్, ఉపేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, పర్వతాలు, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## జహీరాబాద్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగరవేద్దాం

**- త్వరలోనే మండలాల వారీగా సమావేశాలు నిర్వహిస్తా**

**- ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్**




ఎల్లారెడ్డి జనవరి 17 ప్రజాకలం ప్రతినిధి : త్వరలోనే జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ గడ్డపై మరోసారి గులాబీ జెండా ఎగురవేద్దామని ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ బీఆర్ఎస్ పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో అన్నారు. బుధవారం సాయంత్రం ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలోని తన ఫామ్ హౌస్ లో ఆయా మండలాల బారస నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం నిర్ణయించిన ఎంపి అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు పనిచేసేందుకు సిద్దంగా ఉండాలని ఆయన సూచించారు. త్వరలోనే మండలాల వారీగా పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి నుంచే గ్రామాలలో నాయకులు ప్రజలతో మమేకం కావాలని, ఇందుకోసం ప్రణాళిక రూపొందించుకుని పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జేలందర్ రెడ్డి, దివిటి రమేష్, సిద్దయ్య, జడ్పీటిసిలు ఉషా గౌడ్, మనోహర్ రెడ్డి, సొసైటి ఛైర్మన్ ఎగుల నర్సింలు, ముదాం సాయిలు, శ్రీనివాస్ నాయక్, దుర్గా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరాం ను మర్యాద పూర్వకంగా కలిసిన టీజేఎస్ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి

గజ్వేల్:17జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

ప్రొఫెసర్ కోదండరాం వేములవాడకు వెళుతూ మార్గం మధ్యలో గజ్వేల్ లో గౌరారం దగ్గర మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి. అనంతరం వారిని శాలువతో సన్మానించారు. గజ్వేల్ పరిధిలో ఉన్న ఉపాధి హామీ పథకం నందు పనిచేస్తున్న టెక్నికల్



అసిస్టెంట్లుతో కలిసి ప్రొఫెసర్ కోదండరాంను సన్మానించారు. ప్రొఫెసర్ కోదండరాం హైదరాబాదు నుండి వేములవాడ వెళ్తూ మార్గమధ్యలో గజ్వేల్ లో ఆగి టిఫిన్ చేసి కార్యకర్తలను కలిసి మాట్లాడారు. ఉపాధి హామీ పథకం నందు పనిచేస్తున్న టెక్నికల్ అసిస్టెంట్లు వారి సమస్యలను ప్రొఫెసర్ కోదండ కి తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా ఉపాధి హామీ సిబ్బందిని పర్మనెంట్ చేయడం అలాగే మాకు నెలవారి రావాల్సిన జీతాలు రావడం గత 18 సంవత్సరాలుగా చేస్తున్న ఇందులో ఎటువంటి ప్రమోషన్లు లేవని ఫణి భారం తగ్గించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ యువజన అధ్యక్షులు కీసర స్వామి, జిల్లా కోకన్వీనర్ ప్రవీణ్ కుమార్, మాల మహానాడు నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు పొన్నాలకుమార్, శ్యామ్, సాయికుమార్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు స్వామి, చిగురుపల్లి స్వామి, నవీన్, తదితరులు పాల్గొన్నారు

## జాగృతి ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డి

గజ్వేల్:17 జనవరి 2024 ( ప్రజా కలం ప్రతినిధి)

జాగృతి తెలుగు వారపత్రిక వారు ప్రచురించిన జగదానందకారక (రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ ప్రత్యేక సంచిక) పుస్తకాలకు పూజా మరియు ఆవిష్కరణ కార్యక్రమం బుదవారం గజ్వేల్ లోని శ్రీకృష్ణ ఆలయంలోని రామ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ జాగృతి మాసపత్రిక వారు అయోధ్యలో నిర్మించిన శ్రీరాముని ఆలయం గురించి ప్రత్యేకంగా ప్రచురించిన సంచిక బాగుందని ప్రతి ఒక్కరూ చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు జాగృతి మాస పత్రిక యాజమాన్యానికి శ్రీరామ కృపా కటాక్షాలు ఉండాలని ఆకాంక్షించారు. ఈ జాగృతి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ నరేష్ బాబు మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్క హైందవ సోదర సోదరీమణులందరికీ ధన్యవాదాలు. తెలిపి జాగృతి మాస పత్రిక లో అయోధ్య రామజన్మ భూమి లో రామమందిరం యొక్క 500 ఏళ్ల చరిత్ర కు సంబంధించిన ప్రతీ అంశాన్ని ప్రస్తావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ మురళీ కృష్ణాలయము కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు, పుర పెద్దలు, హైందవ సోదరులు మరియు పరిసర ప్రాంతాల రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ జనవరి 17 పశ్చిమ నియోజకవర్గం ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారు ఈ రోజు కుటుంబ సమేతంగా తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామీ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ప్రార్థించుకున్నామని అన్నారు.

## అందాల దివి పండుగ స్పెషల్ షో

తెలుగు ముద్దుగుమ్మలు హీరోయిన్స్ గా ఎంట్రీ ఇవ్వడమే తక్కువ. ఒకవేళ తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలో అడుగు పెట్టినా కూడా అందాల ఆరబోత విషయంలో ఉత్తరాది ముద్దుగుమ్మలతో పోటీ పడటం కష్టం ఉన్నట్టు ఒకప్పుడు అభిప్రాయం ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. తెలుగు ముద్దుగుమ్మలు ఉత్తరాది ముద్దుగుమ్మలను మించి అందాల ఆరబోత చేస్తూ ఆకట్టుకుంటూ ఉన్నారు. హీరోయిన్ గా పెద్దగా సక్సెస్ లు రాకున్నా కూడా సోషల్ మీడియా ద్వారా ముద్దుగుమ్మ దివికి మంచి గుర్తింపు లభించింది. బిగ్ బాస్ కి వెళ్లి వచ్చిన తర్వాత ఈ అమ్మడి కెరీర్ టర్న్ అయ్యింది. 3వ రోజు కూడా అదే జోరు బిగ్ బాస్ తర్వాత కొన్ని చిన్న సినిమాల్లో హీరోయిన్ గా నటించిన దివికి ఆశించిన స్థాయిలో హిట్స్ పడలేదు. కానీ ఇలాంటి ఫోటో షూట్స్ కారణంగా మంచి ఫాలోయింగ్ దక్కింది అనడంలో సందేహం లేదు. తాజాగా మరోసారి సంక్రాంతి సందర్భంగా ఇలా తెల్లని చీర కట్టులో ఆకట్టుకుంది. తెల్లని చీర కట్టులో నడుము అందం చూపిస్తూ హొయలు పోతున్న దివి ని నెట్టింట చూసి అంతా కూడా వావ్ అంటూ కితాబిస్తున్నారు. ఆకట్టుకునే అందం ఈ అమ్మడి సొంతం అంటూ ఈ ఫోటోలకు చాలా మంది కామెంట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో మరోసారి దివి తన అందంతో వైరల్ గా మారింది. ఇంతటి అందగత్తె కి టైర్ 2 హీరోల సినిమాల్లో కూడా ఛాన్స్ లు రాకపోవడం దారుణం అన్నట్టు కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





## మళ్లీ మెరిసిన వింక్ బ్యూటీ

కన్ను గీటి, ముద్దు గన్ను పేల్చిన వింక్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్ సినిమా ల్లో హీరోయిన్ గా సక్సెస్ లను సొంతం చేసుకోవడంలో విఫలం అవుతోంది... కానీ సోషల్ మీడియా ద్వారా ఈమె షేర్ చేసే ఫోటోలు మరియు వీడియోలు రెగ్యులర్ గా వైరల్ అవుతూనే ఉండటం వల్ల ఈమెకు స్టార్ డమ్ దక్కింది. హీరోయిన్ గా ఈ అమ్మడు చేసిన సినిమాలు ఎక్కువ శాతం నిరాశ పరిచినా కూడా ఎప్పుడూ నిరుత్సాహపడకుండా సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ, వీడియోలను పంచుకుంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తూనే ఉంది. తాజాగా మరోసారి ఈ ఫోటోలను షేర్ చేసి వావ్ అంటూ నెటిజన్స్ కన్నులు పెద్దగా చేసే విధంగా చేసింది. అందమైన క్లీ వేజ్ షో ఫోటోలను షేర్ చేయడం ద్వారా ముద్దుగుమ్మ ప్రియా ప్రకాష్ వారియర్ ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఇంతటి అందం ఉన్నా కూడా ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాక పోవడం పట్ల వారు ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి సినిమా ఓరు అడార్ లవ్ తో పాన్ ఇండియా స్థాయిలో పరిచయం అయినా కూడా ఆ సినిమా నిరాశ పరచడం వల్ల ఎక్కువగా ఆఫర్లు దక్కించుకోలేక పోయింది. తెలుగు లో ఒకటి రెండు సినిమాలు చేసినా కూడా అవి పెద్దగా ఆడలేదు. ఇంత అందంగా ఉన్న ఈ అమ్మడు ముందు ముందు అయినా సినిమాల్లో హిట్ కొట్టే అవకాశాలు ఉన్నాయంటూ నెటిజన్స్ నమ్మకంగా ఉన్నారు.

## టాప్ లెస్ లో మృణాల్



సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చోటు సంపాదించుకున్న బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్. అందమైన ప్రేమ కథగా తెరకెక్కిన ఈ చిత్రంలో నూర్జహాన్ పాత్రకు ప్రాణం పోసి అందరి మనసుల్లో సీతగా నిలిచిపోయింది. దీంతో ఈ భామ ఇక తెలుగులో వరుస సినిమాల్లో నటిస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఈ భామ అలా చేయలేదు. హిందీలో వరుసగా నటించినా తెలుగులో మాత్రం ఆచితూచి సినిమా కథలను ఎంచుకుంటూ ముందుకు వెళ్తోంది మృణాల్ ఠాకూర్. ఎన్ని అవకాశాలను వస్తున్నా సెలెక్ట్ గా కథలను ఎంచుకుంటోందట. అందుకే సీతారామం వచ్చి చాలా కాలమైనా తెలుగులో రెండు ప్రాజెక్టను మాత్రమే ఓకే చేసింది. వీటిలో ఓ సినిమా ఇటీవలే రిలీజ్ అయ్యి సూపర్ హిట్ గా నిలిచింది. తెలుగోడి ప్రతిభకు 19 నామినేషన్లు నేచురల్ స్టార్ నాని నటించిన హాయ్ నాన్న మూవీ.. గతేడాది డిసెంబర్ లో రిలీజ్ అయింది. ఈ సినిమాలో యష్ణగా తన నటనతో ఆకట్టుకుంది మృణాల్. ప్రస్తుతం విజయ్ దేవరకొండ హీరోగా ప్రముఖ దర్శకుడు పరుశురామ్ తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ స్టార్ మూవీ లో నటిస్తోంది. ఈ సినిమా సంక్రాంతికి రిలీజ్ కావాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. అయితే మృణాల్ కూడా తెలుగు ఇండస్ట్రీలో గుర్తుండిపోయే పాత్రలను చేయాలని తాను అనుకుంటున్నట్లు ఆ మధ్య ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. అందుకే పాత్రల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. దీంతో టాలీవుడ్ అవకాశాల పట్ల ఆమె నిబద్ధతను మెచ్చుకోవాల్సిందేనని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు, సోషల్ మీడియాలో కూడా ఎప్పుడూ యాక్టివ్ గా ఉండే మృణాల్ కు చెందిన ఓ ఫొటో.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అందులో ఆమె టాప్ లెస్ లో ఘాటుగా లుక్ ఇచ్చింది. కుర్రాళ్ల గుండెల్లో మంటలు రేపింది. బ్లాక్ అండ్ వైట్ మోడ్ లో ఉన్న ఆ పిక్ కు ఫ్యాన్స్ ఫిదా అయ్యి లైకుల వర్షం కురిపిస్తున్నారు. ఫైర్ ఎమోజిస్ పెడుతూ కామెంట్ల బాక్స్ నింపేస్తున్నారు. అయితే ఆ ఫొటో మూడేళ్ల క్రితం మృణాల్ పోస్ట్ చేసిందట.

## అందాల శ్రద్ధా క్యూట్ సెల్ఫీ అదుర్స్



సిద్దు ఫ్రమ్ సికాకుళం సినిమా తో తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ శ్రద్దా దాస్. ఈ అమ్మడు కెరీర్ ఆరంభించి చాలా కాలం అయ్యింది. ఇప్పటి వరకు కమర్షియల్ గా భారీ విజయాలను సొంతం చేసుకోవడంలో విఫలం అయ్యింది. అయినా కూడా ఇన్నాళ్లు కెరీర్ లో నిలకడగా రానిస్తూనే ఉంది. తెలుగు సినిమాలతో పాటు కన్నడ, తమిళ, హిందీ భాషల్లో కూడా సినిమాలు చేయడం ద్వారా ఇన్నాళ్లు అయినా కూడా కంటిన్యూ అవుతూనే ఉంది. ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ వస్తోంది. అందుకే ఈ అమ్మడికి ఆఫర్లు కంటిన్యూ అవుతున్నాయి. తాజాగా మరో అందాల ఫోటో షూట్ ని సోషల్ మీడియా ద్వారా శ్రద్దా పంచుకుంది. ఈసారి సెల్ఫీ అందాలను నెట్టింట షేర్ చేసిన శ్రద్దా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. నడుము నాభి అందాలను చూపిస్తూ మిర్రర్ సెల్ఫీలో ఈ అమ్మడి అందాలను నెటిజన్స్ తెగ ఆస్వాదిస్తున్నారు. సాధారణంగా హీరోయిన్స్ ఇండస్ట్రీలో నెగ్గుకు రావాలి అంటూ ఏడాదికి కనీసం ఒకటి రెండు అయినా హిట్స్ ఉండాల్సిందే. కానీ శ్రద్దా కి ఆ హిట్స్ లేకుండానే ఇన్నాళ్లు కంటిన్యూ అవుతోంది. ముందు ముందు అయినా ఈ అమ్మడికి కమర్షియల్ గా గట్టి హిట్స్ దక్కేనా చూడాలి.

## ఇంటిమేట్ సీన్స్‌లో ఇబ్బంది పడతాను: అంజలి



అందాల నటి, తెలుగింటి సీతమ్మ అంజలికి సౌత్ లో ఉన్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. అంజలి 2006లో తెలుగు-భాషా రొమాంటిక్ థ్రిల్లర్ చిత్రం ఫోటోతో నటనా రంగంలోకి ప్రవేశించింది. శివ నాగేశ్వరరావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ఆనంద్ , ముక్త కూడా కీలక పాత్రల్లో నటించారు. అనువాద చిత్రాలు షాపింగ్ మాల్, జర్నీ వంటి హిట్ చిత్రాలతో ఈ భామ మంచి పేరు తెచ్చుకుంది. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రంతో వేగం పుంజుకుంది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస అవకాశాలు అందుకున్న అంజలి గీతాంజలి లాంటి నాయికా ప్రధాన చిత్రంతోను ఆకట్టుకుంది. మాచర్ల నియోజకవర్గం, వకీల్ సాబ్, బైరాగీ, పావ కథైగల్ వంటి చిత్రాలతో భారీగా అభిమానులను సంపాదించుకుంది. అటుపై మలయాళం, కన్నడ చిత్రాలలో తనదైన ప్రతిభతో దూసుకుపోయిన అంజలి కెరీర్ జర్నీ ఇటీవల కొంత నెమ్మదించిందనే చెప్పాలి. ప్రస్తుతం తన తదుపరి తమిళ చిత్రం అంజలి ఇటీవల మీడియాతో సంభాషించింది. తాను ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించేప్పుడు చాలా అసౌకర్యానికి గురవుతానని తెలిపింది. ముద్దు సన్నివేశాలు, బెడ్ రూమ్‌లో సన్నిహిత సన్నివేశాలను చిత్రీకరించడం వెనుక ఉన్న సవాళ్ల గురించి అంజలి ఓపెన్ గా మాట్లాడింది. అంజలి రొమాంటిక్ సన్నివేశాలను చిత్రీకరించే సమయంలో ఇబ్బందికి గురయ్యానని కూడా వెల్లడించింది. అలాంటి సన్నివేశాలు అవసరం కాబట్టి అందులో నటించడానికి నిరాకరించలేమని చెప్పింది. ఇలాంటి సన్నివేశాలను చిత్రీకరిస్తున్నప్పుడు తన సహనటుడు తన గురించి ఏమనుకుంటాడోనని ఎప్పుడూ ఆందోళన చెందుతుంటానని చెప్పింది. అంజలి మాట్లాడుతూ, తరచుగా సిగ్గును దాచుకుంటాను. ఇద్దరు ప్రేమికుల మధ్య కెమిస్ట్రీకి.. నటుల మధ్య కెమిస్ట్రీకి పూర్తి భిన్నంగా ఉంటుందని నాకు తెలుసు. ఇది నా సహనటులను ముద్దుపెట్టుకోవడం.. వారితో సన్నిహిత సన్నివేశాలు చేస్తున్నప్పుడు నాకు కొంచెం ఇబ్బందిగా అనిపిస్తుంది.. అని తనలోని మదనాన్ని ఓపెనైంది. అంజలి ఇటీవల తన పెళ్లి పుకార్ల గురించి ఓపెనైంది. నాకు సినీ పరిశ్రమలో చాలా మంది స్నేహితులు ఉన్నారు. కాబట్టి నా గురించి ఎవరితో లింకప్ చేసి రాయాలో మీడియా వారే నిర్ణయిస్తారు. గతంలో నేను తమిళ నటుడు జైతో డేటింగ్ చేస్తున్నానని గాసిప్ స్ప్రెడ్ చేశారు. అప్పుడు నేను ఒక వ్యాపారవేత్తను వివాహం చేసుకున్నాను.. అమెరికాలో స్థిరపడ్డాను అని వారు చెప్పారు. ఈ వార్తలు చూస్తుంటే ఎప్పుడూ నవ్వుతూ నాకు తెలియకుండానే పెళ్లి చేసుకున్నానేమో అనిపిస్తుంది! అని అంది. అంజలి చివరిగా మలయాళం-భాష క్రైమ్ థ్రిల్లర్-డ్రామా 'ఇరట్ట'లో నటించింది. దీనికి రోహిత్ MG కృష్ణన్ దర్శకత్వం వహించారు. అతడే రచయిత. ఈ చిత్రంలో జోజు జార్జ్ ద్విపాత్రాభినయం చేయగా, అంజలి, ఆర్య సలీం, శ్రీకాంత్ మురళి కీలక పాత్రలు పోషించారు.

## తెలుగోడి ప్రతిభకు 19 నామినేషన్లు

బ్లాక్ బస్టర్ మూవీగా 'యానిమల్' సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. జవాన్- పఠాన్ తర్వాత అత్యధిక వసూళ్లను సాధించిన సినిమా ఇది. బాక్సాఫీస్ వద్ద దాదాపు 910 కోట్లు వసూలు చేయడం ఒక సంచలనం. ఇలాంటి చిత్రానికి తెలుగు దర్శకుడు సందీప్ వంగా నిర్దేశకుడు కావడం కూడా చెప్పుకోదగినది. కబీర్ సింగ్ తో షాహిద్ కి, యానిమల్ తో రణబీర్ కి గొప్ప పేరు తెచ్చింది సందీప్ వంగా అంటే అతిశయోక్తి కాదు. రణబీర్ కి కెరీర్ బెస్ట్ రోల్ ఇచ్చింది సందీప్ వంగా.



ఇప్పుడు తెలుగు దర్శకుడు సందీప్ తెరకెక్కించిన యానిమల్ ఏకంగా 69వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ -2024లో 19 నామినేషన్లను పొందింది. ఉత్తమ చలనచిత్రం.. ఉత్తమ నటుడు.. ఉత్తమ దర్శకుడు.. ఉత్తమ సంగీతదర్శకుడు.. ఉత్తమ సహాయనటుడు.. ఉత్తమ సహాయ నటి.. సహా పలు విభాగాల్లో యానిమల్ పోటీపడుతోంది. అరిజిత్ సింగ్ - భూపిందర్ బబ్బల్ వరుసగా సత్రాంగ -అర్జన్ వైలీ లాంటి చార్ట్ బస్టర్లను ఆలపించగా వారు ఉత్తమ నేపథ్య గాయకులు (పురుషుడు)గా నామినేషన్‌లను పొందారు. సందీప్ రెడ్డి వంగా, ప్రణయ్ రెడ్డి వంగా, సురేష్ బండారు ఉత్తమ స్క్రీన్‌ప్లే విభాగంలో పోటీపడనున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ నేపథ్య సంగీతం నామినేషన్ సంపాదించింది. ఉత్తమ సినిమాటోగ్రఫీ (అమిత్ రాయ్), ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్ (సురేష్ సెల్వరాజన్), ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్ (శీతల్ శర్మ), ఉత్తమ సౌండ్ డిజైన్ (సింక్ సినిమా), ఉత్తమ ఎడిటింగ్ (సినిమా) .. ఉత్తమ యాక్షన్ (సుప్రీమ్ సుందర్), ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్ వంటి విభాగాల్లో నామినేషన్ లు దక్కాయి. 10 పైగా ఫిలింఫేర్ లతో యానిమల్ సంచలనం సృష్టించడం ఖాయమని కూడా అంచనా వేస్తున్నారంటే ఈ సినిమా ఎంత కాన్ఫిడెన్స్ ఇచ్చిందో అర్థం చేసుకోవచ్చు. 'యానిమల్' చాలా విమర్శల్ని ఎదుర్కొంది. ఈ సినిమా తెరకెక్కించిన తెలుగోడు సందీప్ రెడ్డి వంగాపై దారుణమైన కామెంట్లు చేసారు.



## అజ్మీర్ దర్గాకు చాధర్ ను సమర్పించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 129 బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, CPWA రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హుస్సేన్ అధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు ఎమ్మెల్యేని బుధవారం కలిశారు. ఈసందర్భంగా ఇటీవల జరిగిన ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ఘన విజయం సాధించినందుకు అజ్మీర్ దర్గాలో మొక్కులు చెల్లించేందుకు ఎమ్మెల్యే చాధర్ ను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన గెలుపునకు మద్దతూ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలందరికీ రుణపడి ఉంటానని తెలిపారు. భవిష్యత్తులో మీ సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ముస్లిం నాయకులు అబ్దుల్ ఖాదీర్, సయ్యద్ రషీద్, అమీర్ ఖాన్, మొహమ్మద్ యూసుఫ్, ఎండీ. సిద్దిక్, హజ్రత్ అలీ, ఫెరోజ్, ఇబ్రహీం, ఇమ్రాన్ బెగ్, మూసా ఖాన్, మన్నన్, మంజూర్ అలీ, అల్లావుద్దీన్, హసిం తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజతో ఇరువురికి తీవ్ర గాయాలు

భూదాన్ పోచంపల్లి (ప్రజా కలం)

పోచంపల్లి పురపాలక కేంద్రానికి చెందిన రంజిత్ కుమార్ స్థానిక విజయదుర్గ రైస్ మిల్లు హమాలీ కాంట్రాక్టర్గా పనిచేస్తున్నాడు. అయితే ఈరోజు



మధ్యాహ్నం మూడున్నర గంటలకు భోజనానికి వెళ్ళి తిరిగి మళ్లీ రైస్ మిల్ వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా పాతకోట కాలని వద్ద ఒక్కసారిగా రోడ్డుపై చైనా మంజా ఎదురొచ్చి మెడకు తగలడంతో మెడకు తీవ్ర గాయం కావడంతో స్థానికులు ఆయనను ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అలాగే శివ రెడ్డి గూడెం గ్రామానికి చెందిన విబికే మేకల సునీత రెడ్డి ద్విచక్ర వాహనంపై పట్టణ కేంద్రంలోని వెలుగు కార్యాలయానికి వెళ్తున్న క్రమంలో స్థానిక సాయిరాం థియేటర్ వద్దకు రాగానే చైనా మాంజా గొంతుకు తగలడంతో మెడకు తీవ్ర గాయం అయింది. కాగా తను హెల్మెట్ ధరించి ఉ ండటంతో తృటిలో పెను ప్రమాదం తప్పిందని అన్నారు. లేకపోతే మెడ పూర్తిగా కట్ అయ్యే ప్రమాదం ఉండేదని తెలిపారు. స్థానిక దుకాణదారులు విపరీతంగా చైనా మాంజలు విక్రయిస్తున్న నేపథ్యంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పోలీసులు వాటిని వెంటనే నిషేధించాలని స్థానికులు కోరుతున్నారు.



## జీడిమెట్ల సిఐ శ్రీనివాసులు కలిసిన కేహెచ్ఆర్ సభ్యులు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి జీడిమెట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ నూతనంగా నియమితులైన పి .శ్రీనివాస్ రావుని కేహెచ్ఆర్ సేవాదళ్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. నేర నియంత్రణలో పెండ్లి పోలీసులు, భాగస్వామ్యం పెరగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో టీం కెహెచ్ఆర్ సేవాదళ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా కలం తెలుగు దిన పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు

హన్మకొండ జనవరి 17 ప్రజా కలం ప్రతినిధి

ప్రజా కలం తెలుగు దిన పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ముంజాల అనిల్ ఆధ్వర్యంలో బుధవారం 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ లు బొల్లేపల్లి అశోక్, ఇండ్ల కమల్ కుమార్, సిద్దోజు రాకేష్ , సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ బెస్డ్ టెస్ట్ వన్ టైమ్ ఛాన్స్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలి

### -యూనివర్సిటీ పరీక్ష విభాగం డైరెక్టర్ డా కె వెంకటేశ్వర్ రావు

కూకట్ పల్లి, జనవరి 17, ప్రజా కలం ప్రతినిధి:

జనవరి 18 నుండి 27 వరకు జరిగే (సీబీటి) కంప్యూటర్ బెస్డ్ టెస్ట్ వన్ టైమ్ ఛాన్స్ ను విద్యార్థులు అందరూ ఉపయోగించు కొని వారి వారి కోర్సు లు పూర్తి చేసుకోవలసిందిగా జెఎన్టియూ యూనివర్సిటీ పరీక్షల విభాగం డైరెక్టర్ డా కె వెంకటేశ్వర్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఇట్టి కంప్యూటర్ బెస్డ్ పరీక్ష ను బివిఆర్ఐటి ఉమేన్స్ ఇంజనీరింగ్ కాలేజీ, ఎంజిఐటి ఇంజనీరింగ్ కాలేజీ, మహావీర్ ఇంజనీరింగ్ కాలేజీ మరియు కేశవ మెమో రియల్ ఇంజనీరింగ్ కాలేజీలలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జెఎన్టియూ పరిధిలో గల బిటెక్, ఎమ్ టెక్, బి ఫార్మసి, ఎమ్ ఫార్మసి, కాలేజీ విద్యార్థులు యూనివర్సిటీ ఇచ్చిన వన్ టైమ్ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.




## వడ్డేపల్లిలో వైభవోపేతంగా ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు..

హన్మకొండ జనవరి 17 ప్రజా కలం ప్రతినిధి

హనుమాన్ దేవాలయంలో అర్చకులు వామన్ శర్మ అక్షింతల కలశానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గ్రామ వీధుల్లో డోలు, సన్నాయి మేళతాళల నడుమ జై శ్రీరామ్ నామస్మరణతో ఇంటింటికి వెళుతూ అయోధ్య శ్రీరాముని అక్షింతలను, కరపత్రాలను శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వడ్డేపల్లి కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం నిర్వహించగా స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ పాల్గొని గ్రామ ప్రజలకు అందజేశారు... ఈ సందర్భంగా అభినవ్ భాస్కర్ మాట్లాడుతూ 500 ఏళ్ల తర్వాత రామ్ లల్లా తన జన్మభూమికి తిరిగి వస్తున్న అద్భుత దినాన్ని గొప్ప దీపావళిగా జరుపుకోవాలని, చరిత్రలో జనవరి 22వ తేదీ సువర్ణ అక్షరాలతో లిఖించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలంగాణ సహా సంయోజక్



ముదుపు యాదిరెడ్డి , వరంగల్ మహానగర సహా సంయోజక్ శ్రీరాం ఉదయ్, కార్య కారిని సభ్యులు నందాల చందర్ బాబు, నేలకొండ భాస్కర్ రావు, అర్చకులు ప్రవీణ్, వడ్డేపల్లి కుల సంఘాల పెద్దలు, గ్రామస్థులు, మహిళలు, యువత ఉ త్సాహంగా పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి చాడ భాస్కర్ రెడ్డి చేయూత

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామనికి చెందిన వరికుప్పల మల్లమ్మ ఇటీవల అనారోగ్యం తో మరణించారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కోనాపూర్ ఉపసర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి బుధవారం మృతురాలి కుటుంబం సభ్యుల్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు రామగోని వెంకటేష్ గౌడ్,



మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లేపు రమేష్, నాయకులు గుర్రాల కనక రాజు,బరిగె సవీన్,గ్రామశాక ఉపాధ్యక్షులు నర్సింలు,దండ్ల శ్రీనివాస్,గ్రామ శాఖ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దోనికెల బాబు,రెడ్డిమైన రవి,వీరయ్య, బాల్ నర్సయ్య,భాను, రాజలింగం, గ్రామ యూత్ అధ్యక్షులు ప్రణయ్ రాజు, గ్రామ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు సాగర్,సాయి, మృతురాలి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## నివాళులర్పించిన పలువురు నాయకులు

తుర్కపల్లి(ప్రజాకలం)

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి పిఎ బొరెడ్డి సంతోష్ రెడ్డి తల్లి బో రెడ్డి సరోజిని బుధవారం మరణించడంతో ఆమె మృతదేహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ముఖ్యమంత్రి చీఫ్ పి ఆర్ ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డి ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, తుర్కపల్లి మండల కేంద్ర



సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, ఎంపీటీసీ బోరేడ్డి వనజ హనుమంత రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి ,మాజీ సర్పంచ్ పడాల చంద్రం, బొమ్మల రామారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోలగోని వెంకటేష్ గౌడ్, భువనగిరి ఈనాడు జిల్లా బ్యూరో గోనె శ్రీనివాస్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, ఆయుష్ అనుభవ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, జర్నలిస్టులు దుగ్యాల రవికుమార్, జివిలికపల్లి ఆంజనేయులు, ఆదిమూలం శ్రీనివాస్, ఆదిమూలం సురేష్, నాయకులు పడాల శ్రీకాంత్, పడాల లక్ష్మీకాంత్, బొరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, తదితరులు ఉ న్నారు






Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com